**విలేకరులు కావలెను**
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫాన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/

ములుగు | సంపుటి : 02 | సంచిక : 130 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 18 జులై 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



**పేదింటి ఆడబిడ్డల కోసమే కళ్యాణ లక్ష్మి**
రవాణా శాఖ మంత్రి పువ్వాడ
2లో



**కాళేశ్వరం జలాల ఎత్తిపోతలు తాత్కాలికంగా నిలిపివేత**
మంత్రి ప్రశాంత్ రెడ్డి
2లో



**న్యూజెర్సీలో ఘనంగా బోనాల జాతర**
2లో

## కేసీఆర్‌పై పోలీసులకుఫిర్యాదు

**ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో ఎమ్మెల్యే పోదెం వీరయ్య పిర్యాదు**



ముఖ్యమంత్రి కేసీఅర్ పై భద్రాచలం ఎమ్మెల్యే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గోదావరి వరద భాదితులకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో సీఎంపై భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. గత ఏడాది జూలై 17న సీఎం కేసీఅర్ భద్రాచలంలో పర్యటించారు. గోదావరి వరద గండం నుంచి గట్టెక్కించేందుకు భద్రాచలం వద్ద రూ. వెయ్యి కోట్లతో కరకట్ట నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు. లోతట్టు కాలనీలైన సుభాస్ నగర్ ముంపు బాధితులకు మరోచోట డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. నేటికీ ఏడాది గడిచినా సీఎం కేసీఅర్ మాట తప్పడంతో ఎమ్మెల్యే పోదెం వీరయ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

– తీన్మార్ న్యూస్, కొత్తగూడెం




## ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్లో ఫుడ్ పాయిజన్

**32 మంది విద్యార్థులకు అస్వస్థత**

**ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

కాజీపేట మండలం, భట్టుపల్లి ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ జరిగినట్టు తెలిసింది. ఆదివారం రాత్రి భోజనం చేసిన తర్వాత 32 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఫాదర్ కొలంబో ఆసుపత్రిలో 16 మంది, జయ ఆసుపత్రిలో 16 మంది చికిత్స పొందుతున్నారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సగానికిపైగా విద్యార్థులు హాస్టల్‌ను ఖాళీ చేశారు. అయితే ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ యాజమాన్యం దీనిపై నోరుమెదపడంలేదు. మీడియాను కాలేజీ లోపలకు రానీయకుండా గేట్లు మూసివేశారు. అసలు కాలేజీ లోపల ఏం జరుగుతుందో అర్థంకావడంలేదు. వంటగదిలో అపరిశుభ్రవాతావరణం, పాడైన చికెన్ తెచ్చి వండిపెట్టడంవలనే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం.ద

– తీన్మార్ న్యూస్, హన్మకొండ



## ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలంపియాడ్‌లో తెలంగాణ విద్యార్థికి గోల్డ్‌మెడల్

జపాన్ రాజధాని టోక్యోలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్–2023లో భారత విద్యార్థులు మూడు స్వర్ణ పతకాలు, రెండు రజత పతకాలు సాధించారు. తెలంగాణకు చెందిన మెహుల్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఢిల్లీకి చెందిన ఆదిత్య, పుణకు చెందిన ధ్రువ్‌షాలకు స్వర్ణ పతకాలు దక్కితే, చండీఘడ్‌కు చెందిన రాఘవ్ గోయల్, చత్తీస్‌ఘడ్‌కు చెందిన రిథమ్ కేదియా రజత పతకాలు సాధించారు. భారత్ నుంచి మొత్తం ఐదుగురు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనగా, అందరూ పతకాలు సాధించడం విశేషం.

– తీన్మార్ న్యూస్, హైదరాబాద్



# చర్చకు మేం రెడీ.. ఎక్కడికి రమ్మంటావ్..?

తెలంగాణ రాజకీయాల్లో పవర్ పై పెద్ద రాద్ధాంతమే జరుగుతోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి టార్గెట్‌గా బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుభి మోగించిన తర్వాత రాష్ట్రంలో హస్తం పార్టీకి మునుపెన్నడూలేని జోష్ వచ్చింది. దీంతో అధికార బీఆర్ఎస్, బీజేపీ నుంచి పెద్ద ఎత్తున నేతలు వచ్చి చేరుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే బీఆర్ఎస్‌ను ఢీ అంటే ఢీ అనే ఏకైక పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ మాత్రమే. ఓ వైపు చేరికలు, మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను రేవంత్ రెడ్డి ఎండగడు తుండటంతో బీఆర్ఎస్‌కు అస్సలు రుచించట్లేదు. దీంతో రేవంత్ రెడ్డిని ప్రతిసారీ టార్గెట్ చేస్తూ వస్తోంది బీఆర్ఎస్. మంత్రులు కేటీఆర్, హరీష్, జగదీశ్వర్ రెడ్డి.. ఇలా ఒక్కొక్కరుగా మీడియా ముందుకొచ్చి అక్కసు వెల్లగక్కుతున్నారు.

– తీన్మార్ న్యూస్, హైదరాబాద్



**కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్**

**ఎక్కడికి రమ్మంటావో చెప్పు.. అక్కడే తేల్చుకుందాం**

**ఉచిత విద్యుత్ అంశంపై ఆరని మంటలు**

**రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా కేటీఆర్ రేవంత్‌ల సవాళ్లు**

వివరాలు 2లో..

## కేసీఆర్ హామీలకు షర్మిల చురకలు



2లో..



**రుణమాఫీపై దొరది పూటకో మాట, రోజుకో వేషం**

నమ్మి ఓటేస్తే పథకానికే పంగనామాలు

లక్ష మాఫీకి 4 ఏళ్లుగా లక్ష మాటలు

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా

## టీఎస్ఆర్టీసి ప్రయాణికులకు మరో తీపికబురు

పల్లెవెలుగు టౌన్ బస్ పాస్‌కు శ్రీకారం చుట్టిన సంస్థ

నేటి నుండే అమలులోకి రానున్న టౌన్ బస్ పాస్



2లో..

**స.హ చట్టం యొక్క ముఖ్య సమాచారం చట్టం పై అవగాహన పెంచుకోండి**

2లో..



ఆర్టీఐ యాక్ట్ సంరక్షణ కమిటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు
రెడ్డి శేఖర్

# చర్చకు మేం రెడీ.. ఎక్కడికి రమ్మంటావ్ ..?

**కేటీఆర్ కు రేవంత్ రెడ్డి సవాల్**

**ఎక్కడికి రమ్మంటావో చెప్పు.. అక్కడే తేల్చుకుందాం**

**ఉచిత విద్యుత్ అంశంపై ఆరని మంటలు**

**రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా కేటీఆర్ రేవంత్ ల సవాళ్లు**





**హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ రాజకీయాల్లో పవర్ పై పెద్ద రాద్ధాంతమే జరుగుతోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి టార్గెట్‌గా బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుభి మోగించిన తర్వాత రాష్ట్రంలో హస్తం పార్టీకి మునుపెన్నడూలేని జోష్ వచ్చింది. దీంతో అధికార బీఆర్ఎస్, బీజేపీ నుంచి పెద్ద ఎత్తున నేతలు వచ్చి చేరుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే బీఆర్ఎస్‌ను ఢీ అంటే ఢీ అనే ఏకైక పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ మాత్రమే. ఓ వైపు చేరికలు, మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను రేవంత్ రెడ్డి ఎండగడుతుండటంతో బీఆర్ఎస్‌కు అస్సలు రుచించట్లేదు. దీంతో రేవంత్ రెడ్డిని ప్రతిసారీ టార్గెట్ చేస్తూ వస్తోంది బీఆర్ఎస్. మంత్రులు కేటీఆర్, హరీష్, జగదీశ్వర్ రెడ్డి.. ఇలా ఒక్కొక్కరుగా మీడియా ముందుకొచ్చి అక్కసు వెల్లగక్కుతున్నారు.

### త్రీ ఫేస్ కాదు సింగిల్ మాత్రమే..!

ఆదివారం నాడు మంత్రి కేటీఆర్‌కు మీడియా మీట్‌లో రేవంత్ గురించి కీలక వ్యాఖ్యలు చేస్తూ ఒకింత సవాల్ చేసిన విషయం తెలిసిందే. ఈ సవాల్‌కు స్పందిస్తూ గాంధీ భవన్‌లో ఇవాళ రేవంత్ ప్రెస్‌మీట్ పెట్టి కౌంటరిచ్చారు. 24 గంటలు కరెంట్ ఇవ్వడం లేదని నేను నిరూపిస్తాను. కేటీఆర్ ఎక్కడికి రమ్మంటే అక్కడికి నేను వస్తాను. మూడు ఫేజ్‌ల కరెంట్‌పై నియంత్రణ పాటిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. సింగిల్ ఫేజ్ మాత్రమే 24 గంటలు ఇస్తున్నారు. విద్యుత్ కొనుగోలు పేరిట దోచుకుంటున్నారు. దొంగ లెక్కలు చూపించి 8 నుంచి 9వేల కోట్లు దోచుకుంటున్నారు. ఈ డబ్బులు ఎక్కడికెళ్తున్నాయ్ దీని మీద విచారణ చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా ఉచిత విద్యుత్‌ను అనుచితంగా బీఆర్ఎస్ ప్రభుత్వం వాడుకుంటోంది అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

### ఎక్కడికి రమ్మంటావ్ కేటీఆర్..?

ఉచిత విద్యుత్‌ను, ప్రజల సెంటిమెంట్‌ను స్వార్థం కోసం కేసీఆర్ వాడుకోకూడదని తానా వేదికగా నేను స్పష్టంగా చెప్పాను. దాన్ని తప్పుడు ప్రచారం చేసి రాద్ధాంతం చేస్తున్నారు. ఉచిత కరెంట్ అనేది పేటెంట్ కాంగ్రెస్‌ది అయితే.. అసలు కాంగ్రెస్సే కరెంట్ ఇవ్వలేదన్నట్లుగా మాట్లాడి.. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లుగా ఇలా కేటీఆర్ ఒకటే గంతులేస్తున్నారు. మూడు గంటలు కావాలా.. మూడు పంటలు కావాలా అని రచ్చ చేస్తున్నారు. ఆరు పెగ్గులు కావాలా లేకుంటే ఫుల్ బాటిల్ కావాలా రైతు వేదికల్లో చర్చ పెడదాం. కేటీఆర్ ఎక్కడ చర్చ పెట్టినా సరే నేను కూడా వస్తాను. ఉచిత కరెంట్ ఇవ్వలేదన్నది నిరూపించాం. ఇప్పుడు కూడా ఆ మాటకు నేను కట్టుబడే ఉన్నాను. మా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి లాగ్ బుక్ తీసి నిరూపించిన తర్వాత రాష్ట్రంలో ఉన్న 3,500 సబ్ స్టేషన్లలోని లాగ్ బుక్కులను సీజ్ చేసింది. తెల్ల కాగితాలపై రాసుకునే దివాళా పరిస్థితి వచ్చిందంటే ప్రభుత్వం కరెంట్‌ను ఏవిధంగా అవినీతికి వాడుకుంటోందో ప్రజలకు గమనించాలి. రైతు వేదికల్లో చర్చ జరగాలని పిలుపిచ్చినావో సిరిసిల్లలో రైతు వేదికకు రావాలా సిద్ధిపేటలో చింతమడకలో మీ నాయన కేసీఆర్ పుట్టిన ఊరిలోకి రావాలా సీఎం ప్రాతినిథ్యం వహించే గజ్వేల్ నియోజకవర్గంలోని రైతు వేదికకు రావాలో విద్యుత్ శాఖమంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రాతినిథ్యం వహించే తుంగుతర్తికి రావాలా లేకుంటే మంత్రి ఉండే నాగారం గ్రామానికి రావాలా కేటీఆర్ స్పష్టంగా చెప్పాలి. మీరు సవాల్ చేశారు. చర్చ పెట్టమన్నారు. చర్చకు మేం రెడీగా ఉన్నాం. 24 గంటలు పవర్ ఇస్తున్నామని మీరు చెబుతున్నారు. ఇస్తలేరు అని మేం చెబుతున్నాం. ఆధారాలతో సహా వస్తాం. తేల్చుకుందాం అని కేటీఆర్‌కు రేవంత్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో చూడాలి మరి.

## పేదింటి ఆడబిడ్డల కోసమే కళ్యాణ లక్ష్మి

### రవాణా శాఖ మంత్రి పువ్వాడ

**ఖమ్మం, జులై 17 (తీన్మార్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం ద్వారా మనురైన 34 మంది లబ్ధిదారులకు గాను రూ.34.03 లక్షల చెక్కులను, చీరలను మంత్రి పువ్వాడ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా నేటి వరకు నియోజకవర్గంలో 8460 చెక్కులకు గాను 79.67 కోట్ల రూపాయలు పంపిణి చేయడం గర్వంగా ఉందన్నారు. అనంతరం లబ్ధిదారుల కోసం ఎర్పాటు చేసిన భోజనంలో వారికి స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, చైర్మన్ దోరెపల్లి శ్వేత, కార్పొరేటర్ లు రావూరి కరుణ, దండా జ్యోతి రెడ్డి, పసుమర్తి రాంమోహన్, మెడారపు వెంకటేశ్వర్లు, ఆళ్ళ నిరీష రెడ్డి, చామకురి వెంకన్న, నాయకులు షౌకత్ అలీ, శీలంశెట్టి వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, కన్నం ప్రసన్న కృష్ణ, షకీన తదితరులు ఉన్నారు.

## గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో సెక్యూరిటీ గార్డు మృతి

**హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్):** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఓ సెక్యూరిటీ గార్డు అపస్మారక స్థితిలోకి వెళ్లి కాసేపటికే మరణించాడు. డీసీపీ శిల్పవల్లి కథనం ప్రకారం నానక్ రాంగూడ లోని ఓ లేబర్ క్యాంపులో బిహారుకు చెందిన నితీశ్ (32), బిట్టు, వికాస్‌లు సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారు. ఆదివారం క్యాంపులోని కూలీలు రాత్రి 11 గంటలకు బయటకు వెళ్లేందుకు యత్నించారు. సెక్యూరిటీలు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఇద్దరు కూలీలకు గాయాలయ్యాయి. దీంతో కూలీలు డయల్100కు కాల్ చేయడంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. గాయాలైన కూలీలను ఆస్పత్రికి తరలించారు. అయితే ఈ వ్యవహారంలో విచారించేందుకు సెక్యూరిటీ గార్డులు ముగ్గురిని పోలీసులు స్టేషన్‌కు తీసుకొచ్చారు. అయితే వీరిలో నితీశ్ అనే సెక్యూరిటీ గార్డు సోమవారం ఉదయం 7:.55 గంటల సమయంలో ఒక్కసారిగా అపస్మారక స్థితికి వెళ్లాడు. అది గమనించిన పోలీస్ సిబ్బంది వెంటనే సీపీఆర్ చేశారని తర్వాత సమీపంలోని హిమగిరి ఆస్పత్రికి తరలించారు. కొద్ది సేపు చికిత్స చేసిన వైద్యులు నితీశ్ మృతి చెందాడని ప్రకటించారు. ఛాతీలో తీవ్రనొప్పితో నితీశ్ మృతి చెందాడని వైద్యులు చెప్పారని డీ సీపీ శిల్పవల్లి తెలిపారు.

## కాళేశ్వరం జలాల ఎత్తిపోతలు తాత్కాలికంగా నిలిపివేత

### అధికారికంగా వెల్లడించిన మంత్రి ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్):** పునరుజ్జీవ పథకంలో భాగంగా ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి జూలై ఏడో తారీఖున మొదలైన కాళేశ్వరం జలాల ఎత్తిపోత తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ విషయాన్ని అధికారికంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు. ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టులోకి నీటిమట్టం 30 టీఎంసీలకు చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా చెప్పారు. కాగా, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి పది రోజుల్లో పది టీఎంసీ నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 30 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇందులో మూడు టీఎంసీలు కాళేశ్వరం జలాలు ఉండగా మిగిలినవి గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి వస్తున్న వరదగా నీటిపారుదల శాఖ అధికారులు వెల్లడించారు.

## న్యూజెర్సీలో ఘనంగా బోనాల జాతర

**తెలంగాణ బ్యూరో, జులై 17 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ బోనాల జాతర సంబురాలు ఖండంతరాలు దాటింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే బోనాల పండుగను అమెరికాలో సోమవారం ప్రవాసీయులు మొట్టమొదటి సారిగా అమెరికన్ తెలుగు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. హైదరాబాద్ లాల్ దర్వాజ, లష్కర్ బోనాలను మరిపించే విధంగా, పోతురాజు నృత్యాలతో అట్టహాసంగా నిర్వహించారు. తెలుగు మహిళలు బోనమెత్తారు. అమ్మ వారిని మేళతాళలతో ఘనంగా స్వాగతించి, పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించారు. తెలంగాణ - అమెరికా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. సాయిదత్తాపీఠం చైర్మెన్ రఘుశర్మ శంకరమంచి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస గనగోని మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అన్నారు. అందరికి బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అమెరికాలో తొలిసారిగా బోనాల పండుగ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మాట ఆధ్వర్యంలో మరిన్నీ కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కిరణ్ దుద్దగి, విజయ్ భాస్కర్ కలాల్, శ్రీధర్ గుడాల, దాము గేదెల, జైదీప్ రెడ్డి, కృష్ణశ్రీ గంధం, మహేందర్ నరలా, వెంకీ మస్తీ, కృష్ణ సిద్ధదా, రంగారావు మాడిశెట్టి, గిరిజా మాదాసి, మహిపాల్ రెడ్డి, రాకేష్ కస్తూరి, ప్రభాకర్, పూర్ణ, శేషగిరిరావు, శిరీషా గుండపనేని, రఘు మదుపోజు, దీపక్ కట్టా, సురేష్ ఖజానా, అశోక్ చింతకుంట, మాధవి సోలేటి తదితరులు పాల్గొన్నారు.

## మనం మారుదాం - జాతిని మారుద్దాం

*ఏమి మారింది మిత్రమా , తాత మోసిన తట్ట మారలేదు, తాత తవ్విన గునపము మారలేదు తండ్రి పెట్టిన బ్లాస్టింగ్ మారలేదు, తండ్రి కొట్టిన సమ్మెట మారలేదు, కొడుకు పట్టిన తాపీ మారలేదు క్వారీలలో పేలుళ్ల దెబ్బకు తునకలవటము, మారలేదు యంత్రాలు వచ్చి కడుపు కోత మిగిలే*

*మిల్లర్లు, జేసీబీ వచ్చి తట్ట గునపం మిగిలే*

*ఇది మన ఖర్మలనో కన్నీళ్ళనో తలుచుకుంటూ తాగేద్దాం తూగేదాకా*

*మన కెందుకులే రాజకీయాలు*

*ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ దగ్గర దందాలు*

*వాడు చేయమనించి చేసి జైలుకు పోవడం తప్ప*

*నీ పిల్లకు నీ జాతికి (సామాన్యునికి) నివ్వెంది చేశావు. త్రాగేందుకు మందు నంజుకునేకు ముక్క పండేందుకు కుక్కిడి మంచంచాలదు ఇంతకన్నా ఘనంగా బ్రతుకుతున్నావు. నీ తరం మీ నాన్న తరం బానిస బ్రతుకులు తప్ప నీవ్వు దందా చేసి సంపాదించింది యజమానిపలు కుట్రలు కుతంత్రాలు నీపలు పోతే పోయా నీ యాదవ జీవితంనిన్నే నమ్ముకున్న నీ ఇల్లాలు పిల్లల పరిస్థితేమి నీవు పోరాడాలసింది నీ రాజకీయా వాటా కోసం నీవ్వు పోరాడాలసింది జాతి సంకెళ్లు తెంచడం కోసం భారతదేశంలో రాజకీయ నాయకుల దగ్గర దందాలు చేసే మన జాతి పరిస్థితి మనం మరుదాం జాతిని మారుద్దాం.*

**నవ భారత్ నిర్మాణ్ సంఘ్ అధ్యక్షుడు**

**ఎస్.ఆర్.ఆంజనేయులు**



## స.హ చట్టం యొక్క ముఖ్య సమాచారం చట్టంపై అవగాహన పెంచుకోండి

**(తీన్మార్ న్యూస్ మేళ్కొలు):** ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే హక్కే ఈ సమాచార హక్కు చట్టం. సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 13 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ కార్యాలయాలలోని సమచారాన్ని పొందవచ్చు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి ఉంచాలి. సమాచార హక్కు చట్టంలో మొత్తం 6 అధ్యాయాలు, 31 సెక్షన్లు ఉన్నాయి. సమాచార దరఖాస్తుదారునికి వయసు, విద్య స్థానికత అవసరం లేదు. అడుగుతున్న సమాచారాన్ని ఎందుకు అని అడిగడానికి పౌర సమాచార అధికారి హక్కు లేదు. సెక్షన్ 6(2) ప్రకారం సమాచారం ఎందుకో చెప్పనక్కరలేదు. కావలసిన సమాచారాన్ని ఇంగ్లీషు/హిందీ/ స్థానిక భాషలలో ఈ దరఖాస్తు పంపుతున్న మీ ప్రాంతంలోని అధికార భాషగా గుర్తించిన ప్రాంతీయ భాషలోగాని వుండవచ్చు. స హ చట్ట దరఖాస్తును నింపడానికి ఏదైనా ఖచ్చితమైన నమూనా వుందా సమాచారాన్ని కోరుతూ దాఖలు చేస్కునే దరఖాస్తు ఫారానికి ప్రత్యేకమైన ఫార్మెట్ ఏమీ లేదు. తెల్లటి పేపరు మీద కావలసిన సమాచార వ్రాసిఅడగవచ్చు. కానీ దరఖాస్తు దారుడు ఈ క్రింది వివరాలు రాయాల్సి వుంటుంది.

1. దరఖాస్తు తేది
2. పౌర సమాచార అధికారి చిరునామా
3. దరఖాస్తుదారుని చిరునామా
4. కోరదల్చుకున్న సమాచారం
5. దరఖాస్తు రుసుము /తెల్ల రేషన్ కార్డు నకలు.

### దరఖాస్తుకు చెల్లించు రుసుము వివరాలు

నగదు రూపంలో, ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు, డిమాండ్ డ్రాఫ్టు, కోర్టు ఫీ స్టాంపు వేయాలి, (కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు చెల్లుబాటు కాదు) బ్యాంకర్స్ చెక్కురూపంలో మాత్రమే దరఖాస్తు రుసుం. ఎకౌంట్ అధికారి పేరిట పంపించాలి. కోరిన సమాచారాన్ని బట్టి వాటి పేజీకి రూ.2/- చొప్పున చెల్లించాలి. అదనపు చార్జీలు ఎవైన వుంటే, అధికారి తన జవాబులో తెలియజేస్తారు. కోరిన గడువు (జాప్యం చేసి 48 గంటలు/30 రోజులలోపు సమాచారా ఇవ్వకపోతే) దాటినకా సమాచారం ఇస్తే పౌర సమాచార అధికారికి సమాచారం ఎటువంటి ఫీజు వసూలు చెయ్యకుండా ఉచితంగా సమాచారం ఇవ్వాల్సి వుంటుంది. గ్రామస్థాయి ప్రభుత్వ కార్యాలయాలకు దరఖాస్తు రుసుము ఉచితం మండల స్థాయిలో రూ5/- జిల్లా, రాష్ట్ర, కేంద్రస్థాయిలో రూ.10 చెల్లించాలి. కోర్టుకు పెట్టుకున్న దరఖాస్తు రుసుము రూ 25/- నిర్ణయించడం జరిగింది. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7(5) ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి దరఖాస్తు రుసుము ఉచితం. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7(3) ప్రకారం దరఖాస్తు రుసుమును నగదు లేదా ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ చెక్కు లేదా డీడీ లేదా చలానా లేదా నగదు రూపంలో చెల్లించవచ్చు.

### సమచారం ఇచ్చేందుకు గడువు

1.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 6(1) ప్రకారం కోరిన సమాచారాన్ని సంబంధిత అధికారి 30 రోజుల వ్యవధిలో ఇవ్వాలి. 2.సమాచార చట్టం సెక్షన్ 7(1) ప్రకారం మీరు అడిగిన సమాచారం వ్యక్తి ప్రాణానికి, వ్యక్తిగత స్వేచ్ఛకు (లైఫ్ అండ్ లిబర్టీకి ) సంబందించాయిన అంశం అయితే మీ దరఖాస్తు సంబంధిత అధికారికి ముట్టిన ముట్టిన సమయం నుంచి 48 గంటలలోపు సమాచారం అందించాలి. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7(6) ప్రకారం 30 రోజుల వ్యవధి దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాలి.

### రికార్డులు తనిఖీ

సెక్షన్2 (j)(1) ప్రకారం పనులను, పత్రాలను తనిఖీ చేసే హక్కు అధికారం ఉంది (మొదటి గంటకు ఉచితం మరల ప్రతి గంటకు రూ5/- చెల్లించాలి

### సమాచారం కోసం అప్పీలు


నిర్దేశించిన గడువులోగా ఏ విషయాన్ని తెలియజేయకపోతే సమాచారం ఇవ్వడానికి తిరస్కరించినట్లుగానే భావించాలి. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 19(1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయ ఉన్నత అధికారికి మొదట అప్పీలు చేయాలి. అప్పుడు సంబంధిత అధికారి 30 - 45 రోజుల్లోగా సమాచారం ఇవ్వాలి. సెక్షన్ 19(3) రెండవ 90 రోజుల వ్యవధిలో అప్పీలు చేసుకొనవచ్చు. సెక్షన్18(1) ప్రకారం కేంద్ర/రాష్ట్ర కమీషన్లకు అప్పీల్ చేయాలి. తదుపరి గడువును సమాచార కమిషన్ నిర్ణయిస్తుంది. మీరు సమాచారం కొరకు దరఖాస్తు ప్రజా సమాచార అధికారి గారికి దరఖాస్తు చేసుకొని ఉంటే మీ దరఖాస్తు స్వీకరించ కుండా తిరస్కరిస్తే మీరు సమాచార హక్కు చట్టం కేంద్ర/కేంద్ర కమీసనర్ల అప్పీల్ చేసుకొనవచ్చు

### స్వచ్ఛంద వెల్లడించాల్సిన సమాచారం

సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన విధులు, బాధ్యతలు, విధి నిర్వహణలో పాటించే సూత్రాలు, జవాబుదారీతనం, ఉద్యోగుల వివరాలు, వారి జీతభత్యాలు, బడ్జెట్ కేటాయింపు, రికార్డుల పట్టికలు, రాయితీల వివరాలు, ప్రజా సమాచార అధికారి వివరాలు, సలహా సంఘాల సమాచారాన్ని కార్యాలయాల్లో స్వచ్ఛందంగా వెల్లడించాలి.

### గడువులోగా సమాచారం ఇవ్వకుంటే పరిహారం

నిర్ణీత గడువులోగా సమాచారం లభించనప్పుడు సమాచార కమిషన్‌కు వెళ్లాల్సివస్తే, సమాచార చట్టంలోని సెక్షన్ 19(8)(బి) ప్రకారం పరిహారం పొందవచ్చు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం సమాచార కమిషన్ జారీ చేసిన ఆదేశాలపై దావాను వేయరాదు. ఇతర విచారణను ఏ న్యాయస్థానాలు చేపట్టరాదు, ప్రశ్నించకూడదు.



**రెడ్డి శేఖర్**
**ఆర్టీఐ సంరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**

## టీఎస్ఆర్టీసి ప్రయాణికులకు మరో తీపి కబురు

### పల్లెవెలుగు టౌన్ బస్ పాస్ కు శ్రీకారం చుట్టిన సంస్థ

**హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్):** ప్రయాణికులకు టీఎస్ఆర్టీసి మరో శుభవార్త చెప్పింది. ప్రయాణికుల ఆర్థిక భారం తగ్గించేందుకు కొత్తగా పల్లెవెలుగు టౌన్ బస్ పాస్కు శ్రీకారం చుట్టింది. నేటి నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. అయితే ఈ సేవలను మొదటగా కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో తిరిగే పల్లె వెలుగు బస్సుల్లో అమలు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఇక ఈ టౌన్ పాస్ తో ప్రయాణికులు కరీంనగర్, మహబూబ్ నగర్ లో 10 కిలోమీటర్లు, నిజామాబాద్, నల్లగొండలో 5 కిలోమీటర్ల పరిధిలో అపరిమిత ప్రయాణం చేయొచ్చు. 10 కిలోమీటర్ల పరిధికి నెలకు రూ.800, 5 కిలోమీటర్ల పరిధికి రూ.500గా పల్లె వెలుగు టౌన్ బస్ పాస్ ధరను సంస్థ నిర్ణయం చేసింది. ఇప్పటికే హైదరాబాద్, వరంగల్ లో జనరల్ బస్ పాస్ అందుబాటులో ఉండగా ఆ బస్ పాస్ ను జిల్లా కేంద్రాల్లోనూ అమలు చేయాలని ప్రయాణికుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు కొత్తగా పల్లెవెలుగు టౌన్ బస్ పాస్ ను సంస్థ తెచ్చింది. హైదరాబాద్ లోని బస్ భవన్‌లో సోమవారం పల్లె వెలుగు టౌన్ బస్ పాస్ పోస్టర్లను సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆవిష్కరించారు. ఈ కొత్త టౌన్ పాస్ ఈ నెల 18 (మంగళవారం) నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు, చిరువ్యాపారులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. వారి ఆర్థిక భారం తగ్గించేందుకు పల్లె వెలుగు టౌన్ బస్ పాస్ ను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం అందుబాటులోకి తీసుకువచ్చిందని టీఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్ పేర్కొన్నారు. మొదటగా కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో ఈ పాస్ ను అమలు చేస్తున్నాం. ప్రయాణికుల ఫీడ్ బ్యాక్ ను బట్టి మరిన్ని ప్రాంతాలకు పల్లె వెలుగు టౌన్ బస్ పాస్ ను విస్తరిస్తామన్నారు. వాస్తవానికి 10 కిలోమీటర్ల పరిధికి రూ.1200, 5 కిలోమీటర్ల పరిధికి రూ.800 ధర ఉండగా ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించాలని ఆ బస్ పాస్ లకు సంస్థ రాయితీ కల్పించిందని తెలిపారు. అలాగే 10 కిలోమీటర్ల పరిధికి రూ.800, 5 కిలో మీటర్ల పరిధికి రూ.500గా పాస్ ధరను నిర్ణయించింది. కొత్తగా తీసుకువచ్చిన ఈ పాస్ ను హైదరాబాద్, వరంగల్ లో మాదిరిగానే ప్రయాణికులు ఆదరించి సంస్థను ప్రోత్సహించాలి. అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ కోరారు. ఇక ఈ బస్ పాస్ కు సంబంధించిన వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని వారు సూచించారు.

## కేసీఆర్ హామీలకు షర్మిల చురకలు

**రుణమాఫీపై దొరది పూటకో మాట, రోజుకో వేషం**

**లక్ష మాఫీకి 4 ఏళ్లుగా లక్ష మాటలు**

**వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా**

**హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్):** రైతు రుణమాఫీపై దొరది పూటకో మాట, రోజుకో వేషం. నమ్మి ఓటేస్తే పథకానికే పంగనామాలు పెట్టి, రైతులకు ఎగనామం పెట్టిన మోసగాడు కేసీఆర్ అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. లక్ష మాఫీకి 4 ఏళ్లుగా లక్ష మాటలు చెప్పిండే తప్ప లక్ష్యం మాత్రం నెరవేర్చలే. మాట తప్పం, మడమ తిప్పం ఆరు నూరైనా, నూరు ఆరైనా మాట ఇస్తే తల నరుక్కుంటం అంటూ రుణమాఫీపై చేసిన వాగ్దానాలు దొర గడప దాటలే అని కేసీఆర్ కు షర్మిల చురకలు అంటించారు. రైతులకు రుణాలు మాఫీ కాలే. కేసీఆర్ బూటకపు హామీని నమ్మి ఓటేసిన పాపానికి రైతన్న బ్యాంకుల దగ్గర దోషిలా నిలబడ్డడు. నోటీసుల మీద నోటీసులు అందుకుంటున్నడు. దేశ చరిత్రలోనే అన్నం పెట్టే రైతన్నకు డీ ఫాల్టర్ అనే ముద్ర వేసిన పాపం ద్రోహి కేసీఆర్ కే దక్కింది. రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు రైతుల ఇండ్ల మీద పడుతున్నా రైతు బంధు పైసలను వడ్డీల కింద జమ చేసుకుంటున్నా 20 లక్షల అకౌంట్లను ఫ్రీజ్ చేసినా రోడ్ల మీద పడి రైతులు ఆందోళనలు చేస్తున్నా కేసీఆర్ కు కనీసం చీమ కుట్టినట్లైనా లేదని షర్మిల విమర్శించారు. కరోనా పేరు చెప్పి రైతులకు చెల్లించాల్సిన 6 వేల కోట్లకే 60 కష్టాలు చెప్పే దొరలకు కాళేశ్వరం కట్టడానికి లక్ష కోట్లు ఎక్కడ నుంచి వచ్చినయ్ అప్పు తెచ్చిన 5 లక్షల కోట్లు ఎక్కడ పోయినయ్, విలాసాలకు, కొత్త భవనాలకు వందల కోట్లు ఎక్కడియ్, 35 వేల ఎకరాలు అమ్మిన సొమ్ము ఎక్కడ పెట్టినట్లు, కరోనా కష్టకాలమే అయితే బిఆర్ఎస్ అకౌంట్లో 12 వందల కోట్లు ఎట్లొచ్చినయ్, పథకాలకు నిధులు ఉండవ్ కానీ దేశ రాజకీయాలకు ఫండింగ్ చేసేంత సొమ్ము కేసీఆర్ దగ్గర ఉంటుందని షర్మిల ఎద్దేవా చేశారు. దీన్నే అంటారు బంగారు తెలంగాణ, ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో గుంజుకోవడమే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్. మాట మీద నిలబడే దమ్ము కేసీఆర్ కు ఉంటే తక్షణం 31 లక్షల మంది రైతులకు లక్ష లోపు రుణాలు మాఫీ చేయాలని వైస్సార్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తోందని షర్మిల తెలిపారు.

# రైతులకు అందుబాటులో అధికారులు ఉండాలి





- రైతుల సమస్యల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- ఆగస్ట్ 5వ తేదీ లోగా రైతుభీమ ఆన్లైన్ చేసుకోవాలి
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

హన్మకొండ, జులై 17 (తీన్మార్ న్యూస్):

వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని వారి నివాసంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో వ్యవసాయ పంట సాగులో ప్రస్తుత పరిస్థితులపై గ్రామాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలున్నా వ్యవసాయ అధికారులు వెంట పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుల మందులు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి క్లస్టర్ లో రైతుల వివరాలు, సాగుచేస్తున్న పంటల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతువేదికల్లో రైతులకు అందుబాటులో ఉంటూ క్షేత్ర స్థాయిలో క్లస్టర్లో పర్యవేక్షించి రైతులు సాగుచేస్తున్న పంటలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతుబీమా, రైతుబంధు,ఉచిత 24కరెంటు ఏవిధంగా అమలుచేస్తున్నదో వివరించాలి. త్వరలోనే మొన్న అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెక్కులు అందుచేత కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు రైతుభీమా లేనటువంటి రైతులు ఆగస్ట్ 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఏ.డి.ఏ.లు రవీందర్, సురేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చల్లాను కలిసిన మేర సంఘం నూతన కమిటీ



పరకాల, జులై 17 (తీన్మార్ న్యూస్):

పరకాల మండల మేర సంఘం నూతన కమిటీ సభ్యులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని క్యా%శీ%పు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మేక కులస్థుల సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే తప్పకుండా మేర సంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం. శ్రీధర్ ప్రధాన ప్రధాన కార్యదర్శి సంఘ నరేష్ కోశాధికారి కీర్తి వెంకటేష్, ఉపా అధ్యక్షులు. గూడూరు రాజు, పరకాల పట్టణ అధ్యక్షులు రాయబారపు దామోదర్, ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి గోపి ఉపాఅధ్యక్షులు సంఘ ప్రభాకర్ తదితరులు పాలొగొన్నారు.

## ఇండ్ల పట్టాలు అందచేసిన ఎమ్మెల్యే చల్లా



హన్మకొండ, జులై 17 (తీన్మార్ న్యూస్):

పరకాల పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి సోమవారం హనుమకొండలోని వారి స్వగృహంలో తెలంగాణ ప్రభుత్వం అందచేస్తున్న డబుల్ బెడ్రూమ్ ఇండ్ల మంజూరు పట్టాలను స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రభుత్వం అందించే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. దాదాపు అన్ని ఇండ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల పార్టీల తీరు విడ్డూరంగా ఉంది

**మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి**



వెంకటాపూర్, జులై 17 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ రైతాంగానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీ వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందని వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం వెంకటాపూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అడుగడుగునా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే రోల్ మోడల్గా తయారు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న పనులను చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ బిజెపి నాయకులు జీర్ణించలేకపోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో రైతులు అప్పుల ఊబి నుండి ఇప్పుడిప్పుడే ఆర్థికంగా కోలుకుంటున్నారని ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడు గంటల కరెంట్ సరిపోతుందని చెప్పడం చాలా దారుణం అన్నారు రైతుల గోస కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియదన్నారు రైతులను నడ్డి విరిచే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మూడు గంటలు సరిపోతుందని చెప్పడం బిజెపి పార్టీ మోటార్లకు మీటర్లు పెడదామని చెప్పడం రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా ప్రతిపక్షాల తీరు ఉందని ఘాటుగా విమర్శించారు. రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందా అని రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు యూరియా దొరక డిఏపిలు దొరకక విత్తనాలు అందుబాటులో లేక కరెంటు లేక పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు చాలా ఇబ్బందులు గురై ఆత్మహత్యలు చేసుకున్న గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉండేది అని మండిపడ్డారు.

## మండల సామాజిక మహిళా న్యాయ వేదిక అధ్యక్షురాలు సయ్యద్ సుల్తానా బేగం

గోవిందరావుపేట, జులై 17 (తీన్మార్ న్యూస్):



ములుగు జిల్లా గోవిందరావు పేట సామాజిక మహిళా న్యాయ వేదిక మండల అధ్యక్షురాలుగా సయ్యద్ సుల్తానా బేగంను ములుగు జిల్లా అధ్యక్షురాలు మడే పూర్ణిమ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కార్యదర్శి బత్తుల దేవకీ రాణి సయ్యద్ సుల్తానా బేగంను నియమించారు. సుల్తానా బేగం మహిళా సంఘాల సమావేశాలలో పాల్గొంటూ చక్కటి సందేశాలతో మహిళలను చైతన్య పరుస్తున్నారు మహిళలు చైతన్యమై సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి జరిగి నప్పుడు ప్రజా స్వామ్యం వర్ధిల్లుతుందని బత్తుల దేవకీ రాణి ఆశాభావం వ్యక్తంచేశారు. గోవింద రావుపేట మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి మహిళల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి మహిళా న్యాయ వేదిక అభివృద్ధికి పాటు పడాలని సయ్యద్ సుల్తానా బేగం ను దేవకీ రాణి కోరారు. ఈ కార్యక్రమంలో కంప హైమావతి షేక్ రిహాన బేగం మడి కంటి వెన్నెల చీర్ల శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం

- మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ



పెబ్బేరు, జూలై 17 (తీన్మార్ న్యూస్):

పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని చెలిమెళ్ళ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కర్రెమ్మ పెద్దమ్మ కోట మైసమ్మ గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ దంపతులు ఆలయ కమిటీకి రూ.ఒక లక్ష రూపాయలు సోమవారం వారి నివాసంలో అందజేశారు. ఈ డబ్బులను ఆలయ నిర్మాణానికి వాడడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రామకృష్ణ, గోపిబాబు, నాగిరెడ్డి, కురుమూర్తి, రమేష్ గౌడ్, కంచ మోహన్, నాగరాములు, తిమ్మనగారి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ తోనే రైతు సంక్షేమం

- రైతుబంధు మండల అధ్యక్షులు హనుమాన్ రావ్



దేవరకద్ర ప్రతినిధి, జూలై 17 (తీన్మార్ న్యూస్):

సీఎం కేసీఆర్ తోనే రైతు సంక్షేమం సాధ్యమవుతుందని రైతుబంధు మండల అధ్యక్షుడు హనుమాన్ రావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు చైతన్య సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం కోసం అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్తుకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. వ్యవసాయం కోసం మూడు గంటల విద్యుత్ చాలానే విధానంతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి రైతులంతా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈనెల 19 22 25 తేదీలలో జరిగే రైతు చైతన్య సమావేశాలకు రైతులంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. వారితోపాటు ఆయా క్లస్టర్ పరిధిలో గల గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులంతా విధిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతమ్మ వెంకట్ నారాయణ, జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు యాదగిరి, సర్పంచ్ రాం నారాయణ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ, రైతు కోఆర్డినేటర్లు రాములు గౌడ్, తిరుపతయ్య, ధర్మారెడ్డి, రంగన్న, సత్యం యాదవ్, నాగేంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్స్ కి బేసిక్ వేతనాన్ని ఇవ్వాలి

- బీఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎల్ పద్మ

సూర్యాపేట టౌన్, జూలై 17(తీన్మార్ న్యూస్):



తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై ఐఎఫ్టియు అధ్వర్యంలో ఆగష్టు 4న హైదరాబాద్ లో జరిగే కార్మిక గర్జన ను విజయవంతం చేయాలని ప్రగతిశీల కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎల్ పద్మ పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇమాంపేట మోడల్ స్కూల్ హాస్టల్ లో కార్మిక గర్జన కరపత్రాలు ఆవిష్కరణ చేసి, ప్రచారం చేశారు. ఈ సందర్బంగా ఎస్.ఎల్ పద్మ మాట్లడుతూ జిల్లాలో మోడల్ స్కూల్ హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్స్ కి ఆరు నెలల నుండి వేతనాలు రాకపోవడం వల్ల వర్కర్స్ ఇబ్బంది పడుతున్నారనీ అన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్ లో పనిచేస్తున్న నాన్ టీచంగ్, వర్కర్స్ కు బేసిక్ వేతనాన్ని నిర్ణయించి జీతాలు పెంచాలని, రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించి, మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. వేతనాలు ప్రతి నెల మొదటి వారంలో చెల్లించి, వీక్లీ ఆఫ్ లు అమలు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలం వెళ్లదీసే ప్రక్రియ మానుకొని స్కీమ్ వర్కర్స్ కి కనీస వేతనాన్ని నిర్ణయించాలని అన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్స్ డిమాండ్ ల సాధనకై ఆగష్టు 4న హైదరాబాద్ లో జరిగే కార్మిక గర్జన లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

- వనపర్తి నియోజకవర్గ నాయకుడు మేఘారెడ్డి అందజేత



పెబ్బేరు, జూలై 17 (తీన్మార్ న్యూస్):

పెబ్బేరు మున్సిపాలిటీ లోని చెలిమిల్ల గ్రామంలో బేడ బుడగ జంగాల ఎలమర్తి ఆంజనేయులు ఇటీవల బైక్ ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మేఘారెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సమాచారం ఇచ్చిన దూపం సర్వేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కిశ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, మాజీ డైరెక్టర్ రాములు, మాజీ సర్పంచ్ లు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, అల్వాల రాజగౌడ్, పెబ్బేరు టౌన్ ఉపాధ్యక్షులు సునీల్, రజక నరసింహ్మా, వినయ్, గంధం అంజి, మాజీ వార్డ్ మెంబర్ దూపం భారతి రంగస్వామి, బుడగ జంగాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మఖ్తల్, జూలై 17 (తీన్మార్ న్యూస్):

మాగనూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్లు నిరవధిక సమ్మె 12వ రోజు చేరుకుంది. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు భరత్ మద్దతిచ్చి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు రూ.19500/- ఇవ్వాలన్నారు. వారిని పర్మనెంట్ చేసి పిఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ గుర్తింపు కార్డులను జారీ చేయాలని కోరారు. చనిపోయిన కార్మికుని కుటుంబానికి 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వాలని అన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాకో కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు వెంకటప్ప, కార్యదర్శి నాగేష్, హరీష్, భీమప్ప, మారెప్ప, తదితరులు పాల్గొన్నారు.



# వర్షం కోసం శివుడికి గంగాపూజ





పెబ్బేరు, జూలై 17 (తీన్మార్ న్యూస్):

పెబ్బేరు మండలం పరిధిలోని కొత్త సూగురు గ్రామంలో శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురిసి వనపర్తి నియోజక వర్గంలో రైతులు సంతోషంగా సాగు చేసుకోవాలని కొత్త సూగూరు గ్రామంలో శివాలయం గర్భగుడిలో శివుడు మునిగేటట్టుగా గ్రామ రైతులు ప్రజలు అందరూ నీళ్ళు పోసి గంగాపూజా కార్యక్రమం నిర్వహించి శివుడికి భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ ఉమారామ లింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, యువతి యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాంగ్రెస్ పార్టీ నే

- అధికారంలోకి వస్తుంది 24 గంటల ఉచిత విద్యుత్ అమలు చేస్తుంది
- రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది
- కల్వకుంట్ల పాలన లోనే రైతు ఆత్మహత్యలు ఎక్కువ జరిగాయి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జూలై 17 (తీన్మార్ న్యూస్):

కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రాగానే 24 గంటల ఉచ్చిత విద్యుత్ ఇస్తుంధని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలుక మధుసూధన్ రెడ్డి అన్నారు. అన్నం పెట్టే రైతుల చేతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అన్నారు. ఈ సందర్భంగా చిలుక మధు సూధన్ రెడ్డి మట్లాడుతూ రుణమాఫీ, కేసీఆర్ రైతు వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ కార్యాచరణకు పిలుపు రైతుతో రాజకీయం చేయడానికి బీఆర్ఎస్ బయలు దేరింది అని రైతు వేదికలను ఇన్నాళ్లు అలంకార ప్రాయంగా ఉంచిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు వాటిని రాజకీయ వేదికలుగా మార్చడానికి బరితెగించింది అన్నారు. రైతు రుణ మాఫీ కోసం ఇన్నాళ్లు మనం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశాం చివరి బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టడం అయిపోయింది. ఇక రుణమాఫీ చేయబోదన్న విషయం స్పష్టత వచ్చేసిందని రాష్ట్రంలో రుణమాఫీకి అర్హులైన రైతుల సంఖ్య అక్షరాలా 31 లక్షలు. రూ.20 వేల కోట్ల మేర రుణాలు మాఫీ చేయాల్సిన ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. కేసీఆర్ మాటలకు మోసపోయి అప్పుల ఊబిలో చిక్కిన మన సహచరులు దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారు. ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని జారీ చేసిన ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయి. జూన్ 15 నాటికి రూ.6,800 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గత తొమ్మిదేళ్లలో లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పేదల నుండి ప్రభుత్వం లాక్కుంది పేద గిరిజన, దళిత బిడ్డలకు భూములు ఇవ్వడానికి మాత్రం ప్రభుత్వానికి చేతులు రాలేదు అన్నారు. కానీ ఎన్నికలు సమీపిస్తుండటంతో పోడు భూముల పట్టాలపై కేసీఆర్ ప్రభుత్వం హడావుడి మొదలు పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా 11.50 లక్షల మంది ఆదివాసీలు పోడు పట్టాలకు అర్హులని తేలింది. కానీ,కేవలం నాలుగు లక్షల మందికి పట్టాలు ఇచ్చినట్టు చేసి చేతులు దులుపుకుంది అన్నారు. రైతులకు ఎరువులు ఫ్రీగా ఇస్తామని ప్రభుత్వం మోసం చేసింది. రైతుకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి కేవలం 10 గంటలు కూడా ఇవ్వడం లేదు అని సబ్ స్టేషన్లలో లాగ్ బుక్ లే దీనికి సాక్ష్యం, కాంగ్రెస్ పార్టీ ఈ ఆధారాలను బయటపెట్టడంతో ప్రభుత్వం ఉలిక్కిపడిందన్నారు. అందుకే అన్ని సబ్ స్టేషన్లలో లాగ్ బక్ లను వెనక్కు తెప్పించుకుంది. ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర %--% రాష్ట్ర ప్రభుత్వాలు దొంగాట ఆడుతున్నాయి. రైతులను మోసం చేసిన విషయంలో కేసీఆర్ ది ఆల్ టైం రికార్డు రైతు వేదికల సాక్షిగా రాజకీయానికి బీఆర్ఎస్ నేతలు వస్తున్నారు. ఆ రైతు ద్రోహులకు బుద్ధి చెప్పడానికి ఇదొక సదవకాశం అన్నారు. ఈ సమావేశాల్లో మన సమస్యలపై నిలదేసేందుకు సిద్ధం కండి,రైతు రుణమాఫీ ఎప్పుడు చేస్తారో ప్రశ్నించండని, ధాన్యం డబ్బులు ఎప్పుడు జమ చేస్తారో పోడు భూములకు పట్టాలు ఎప్పుడు ఇస్తారో ప్రశ్నించండి అన్నారు. సమస్యలు పరిష్కరించుడో బీఆర్ఎస్ ను బొంద పెట్టుడో తేల్చేద్దాం, ఈ రైతు ద్రోహి ప్రభుత్వాన్ని నిలువునా పాతరేద్దాం, ఇందుకు యావత్ తెలంగాణ రైతు లోకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల 13 వ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మె




- సమస్యలు పరిష్కరించాలని సాగర్ రహదారిపై రాస్తారోకో

యాచారం, జూలై 17 (తీన్మార్ న్యూస్):

సిఐటియు ఆధ్వర్యంలో 13వ రోజు గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా యాచారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ సమస్యలు పరిష్కరించాలని సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మెకు ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మిట్ చేసి, వేతనాలు పెంచాలన్నారు. అనేక సంవత్సరాలుగా గ్రామాలలో సేవ చేస్తున్న సిబ్బందికి తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలి. 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19000/- వేతనం చెల్లించాలి. ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యుటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆదివారం, పండగ సెలవులు,జాతీయ సెలవు దినాలను అమలు చేయాలి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. ఎనిమిది గంటల పనిదినాలను అమలు చేయాలని వారు తెలిపారు. చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అలంపల్లి జంగయ్య, కారోబార్లు నరేందర్, రవి, కృష్ణ, శరణం, లాలయ్య, అంజయ్య, జగన్, పరమేష్, లింగం, మహేందర్, కృష్ణ కార్మికులు తధితరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుండే నర్సింహా పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్

ఇబ్రహీంపట్నం, జూలై 17 (తీన్మార్ న్యూస్):



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, దండుమైలారం గ్రామ వాస్తవ్యులు కుండే నర్సింహా మరణించిన విషయాని స్థానిక నాయకుల ద్వార తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ వారి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి రూ.10,000/- ఆర్థిక సహాయం చేసారు. ఈ విషాద కార్యక్రమంలో చెర్లపటేల్ గూడ మాజీ సర్పంచ్ కాలే గణేష్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేసిన ముఖ్యమంత్రి

- ఎమ్మెల్యేకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి
- ఎరుకల వెంకటేష్ గౌడ్
- అసలు గంధమల్ల ప్రాజెక్ట్ నిర్మాణం ఉన్నట్టా లేనట్టా
- అయోమయంలో ఉన్న గ్రామ ప్రజలు



యాదాద్రి ప్రతినిధి, జూలై 17(తీన్మార్ న్యూస్):

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గానికి ప్రధాన జలవనరుగా ఉన్న గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలేరు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేశారని, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆరోపించారు. సోమవారం నాడు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన కొండపోచమ్మ రిజర్వాయర్ ను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ సహజ సిద్ధంగా ఉన్న గంధమల్లను రిజర్వాయర్ గా ఏర్పాటుచేసి ఆలేరు నియోజకవర్గానికి సాగు, త్రాగు నీరు అందిస్తామని గత రెండు సార్లు జరిగిన ఎన్నికల్లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్దిపేట జిల్లాలోని మర్కుక్ మండలంలోని ఎర్రవెల్లి గ్రామంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ భూములకు సాగునీరు అందించే ప్రధాన ఉద్దేశంతో కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణం చేశారని ఆరోపించారు. అసలు గందమల్ల ప్రాజెక్ట్ నిర్మాణం ఉన్నట్టా లేనట్టా అని గ్రామ ప్రజలు అయోమయంలో ఉన్నారని చెప్పారు. ఆలేరు నియోజకవర్గ రైతాంగం అన్నమో రామచంద్ర అంటూ అరి గోస పడుతుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ తన స్వప్రయోజనాల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తగదని మండి పడ్డారు. ఇప్పటికైనా ఆలేరు నియోజకవర్గానికి ప్రధాన జలవనరుగా ఉన్న గంధమల్ల ను రిజర్వాయర్ గా నిర్మాణం చేసేందుకు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చొరవ తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. లేకుంటే రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు గందమల్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షుడు తలారి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు గడ్డమీది యాదగిరి, కోట సురేష్, బుక్య రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మరిపల్లి అంజయ్య యాదవ్



యాచారం, జూలై 17 (తీన్మార్ న్యూస్):

యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశ ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మఱి పల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కేంద్రమంత్రి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అధ్యక్షులుగా బాధ్యత చేపట్టిన తర్వాత తీసుకున్నటువంటి కార్యక్రమం బాటసింగారంలో అసంపూర్తిగా కట్టి వదిలేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించడానికి వస్తున్నారు. కావున పెద్ద ఎత్తున యాచారం మండల లోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున రావాలని మరి పల్లి అంజయ్య యాదవ్అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షులు పత్తి రాజు, బైకని పాండు, గౌర లక్ష్మణ్, నాగిని కుమార్, కార్యదర్శి గొరిగే హరికృష్ణ, అధికార ప్రతినిధి సాటు మల్లేష్, ఎస్సి మోర్చా గడ్డం దయాకర్, బీజేవైఎం కార్యదర్శి శివ మోడీ, నరసింహ, నాగిని ప్రకాష్ పాండు, బొడ్డు బాషయ్య, సంతోష్ గుప్తా, జాపాల శ్రీను, బూత్ అధ్యక్షులు ప్రవీణ్, శెట్టి పల్లి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- లబ్ధిదారులకు రూ.3,06,000/- రూసీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



ఇబ్రహీంపట్న, జూలై 17 (తీన్మార్ న్యూస్):

పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన 8మంది అనారోగ్యం కారణంగా ప్రయివేటు ఆసుపత్రిలలో చికిత్స పొంది ఆర్థిక సహాయం నిమిత్తం స్థానిక నాయకుల సహాయంతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిది నుండి 3.06లక్షల రూపాయల విలువ చేసిన సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులను మంజూరు చేయించి సోమవారం రోజు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామానికి చెందిన శివకుమార్ కి రూ.60,000/- రూపాయలు, రాములమ్మ కి రూ.56,000/- రూపాయలు, నర్సింహా కి రూ.52,000/- రూపాయలు, బాలకృష్ణ కి రూ.18,000/- రూపాయలు, నాగేశ్వరరావు కి రూ.10,000/- రూపాయలు తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడకి చెందిన మనూష కి రూ.60,000/- రూపాయలు, రమేష్ కి రూ.30,000/- రూపాయలు, యాదమ్మ కి రూ.20,000/- రూపాయలు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వేలాది కుటుంబాలను సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల, ఎస్టి ప్లాంట్లను సందర్శించిన మంత్రి జగదీష్ రెడ్డి

- ఈ నెల 24 న ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న నూతన భవనాలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూలై 17(తీన్మార్ న్యూస్):

ఈ నెల 24 న ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న మెడికల్ కళాశాల నూతన భవనం తో పాటు ఎస్ టి పి ప్లాంట్ ను సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సోమవారం సందర్శించారు. అదే రోజు ప్రారంభించనున్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. మంత్రి జగదీష్ రెడ్డి వెంట రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## గడప గడప ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



దామరచర్ల, జూలై 17 (తీన్మార్ న్యూస్):

దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిబెజ్జం సాయి బియల్ ఆర్ బ్రదర్స్ మరియు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ నియోజకవర్గం యువజన అధ్యక్షులు యస్కె అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గాలం వెంకన్న యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే రైతులకి రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, రైతులకు 15వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తెలంగాణని ప్రసాదించిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ నాయక్, దుర్గ, కోటి రెడ్డి, చెన్నయ్య, యువజన నాయకులు దానవత్ కిషన్ నాయక్, గడ్డం నాగరాజు, మామిడి మల్లయ్య యాదవ్, రూపావత్ శివ నాయక్, మేకల సతీష్ యాదవ్, మరియు బియల్ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గున్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టీఎస్యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు



సూర్యాపేట టౌన్, జూలై 17(తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన నిరసన దీక్ష నిర్వహించారు. ఈ నిరసన దీక్షకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గురుకులాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నాలుగు దశల పోరాటాలు జరుగుతున్నాయని తెలిపారు. అన్ని రకాల యాజమాన్యాలలో ఒకే రకమైన పరిపాలన అమలు చేయాలని టీఎస్ ఆర్ఈఐఎస్ మరియు జ్యోతిబాపూలే బీసీ గురుకులాలలో బోధనా సమయాన్ని ఇతర సొసైటీలో మాదిరిగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు ఉండే విధంగా మార్చాలి. పదోన్నతుల, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని, అన్ని సొసైటీలలో నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలని, పారిటీ స్కేల్స్ అమలు చేయాలని, ఆరోగ్య కార్డులు అందజేయాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని, ప్రత్యేకంగా కేర్ టేకర్, డిప్యూటీ వార్డులను నియమించాలని, సిఆర్టిల సర్వీసు రెగ్యులర్ చేయాలని, కాంట్రాక్టు, గెస్ట్, పార్ట్ టైం, అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే మరియు 12 నెలల వేతనం ఇవ్వాలని, 2007లో రెగ్యులర్ అయిన ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీసు, పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలని, ఆర్ట్ క్రాఫ్ డ్రాయింగ్ టీచర్లకు ప్రమోషన్ కల్పించాలని, విద్యార్థుల మెస్ చార్జీలపెంపు ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని, అన్ని గురుకులాలకు శాశ్వత భవనాలు స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలని, 2018, 2019లో నియామకమైన ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొబేషన్ డిక్లరేషన్ ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని, మైనారిటీ రెసిడెన్షియల్ టీచర్లకు ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ పిఆర్సి బకాయిలు చెల్లించాలని, ఆదివారం పండుగ సెలవుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వీక్లీ ఆఫ్ వర్తింపచేయాలని, మినీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, సొసైటీ మారిన ప్రభుత్వ సర్వీసు నుండి సొసైటీ కి వచ్చిన ఉపాధ్యాయులకు పే ప్రొటెక్షన్ వర్తింపచేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే.యాకయ్య, గురుకుల పాఠశాలల కన్వీనర్ భరత్ కుమార్, జిల్లా కార్యదర్శులు ఎం.వెంకన్న, ఆర్.దామోదర్, ఎం.నాగేశ్వరరావు, వి.రమేష్, బి.ఆడం వివిధ యాజమాన్యాల బాధ్యులు కృష్ణమూర్తి, డి.రాములు, జావిద్, పటేల్, ఎం.శ్రీనివాస్, సుధాకర్, టి లక్ష్మి, సిహెచ్.పుష్పావతి, అనిత, ఆర్ శ్రీను, ఆనంద్, బి.రమేష్, సైదా, కరుణాకర్ రెడ్డి, యాదయ్య, ఉదయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

- ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ మామిడి కరుణాకర్ మాదిగ



సూర్యాపేట టౌన్, జూలై 17(తీన్మార్ న్యూస్):

మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో నవీన్ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మామిడి కరుణాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును బిజెపి కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి బిల్లును ఆమోదించాలని, డిమాండ్ చేస్తూ హైదరాబాద్ కేంద్రంగా లక్షలాదిమందితో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్లు నూకపంగ మోహన్ మాదిగ, పందింటి నవీన్ మాదిగ, రమేష్, ప్రశాంత్, కిరణ్, రాజు ఆంజనేయులు, శేఖర్, నాగార్జున, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలి





- బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

నకిరేకల్ ప్రతినిధి, జూలై 17(తీన్మార్ న్యూస్):

గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ వేతనాలు ఉద్యోగ, పర్మినెంట్ చేసి పెంచాలని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేతాపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న పరిశుద్ధ కార్మికులకు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యాభై వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారు. పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు బిల్ కలెక్టర్లు వివిధ కేటగిరిలో పనిచేస్తూన్నా పనికితగ్గ వేతనాలు రావడం లేదన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు నిర్వహించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం.51 తీసుకొచ్చి మల్టీ పర్పస్ విధానాన్ని అమలుచేస్తుంది. గ్రామంలో చెత్త చెదారం, జంతు కలేభరాలు, కుళ్ళిపోయిన శవాలను తొలగిస్తూ మురికికాల్వలను శుభ్రం చేస్తూ జీవితాంతం వెట్టి చాకిరి చేయాల్సివస్తుంది. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికులందరికీ కనీస వేతనం రూ.19500/- రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేసి, ఆరోగ్యభద్రత కల్పించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, సునీత, వంటపాక సుదర్శన్, సూరారపు నవీన్, వంటేపాక శివ, రాజు పారిశుద్ధ కార్మికులు సైదులు, తానేష్, కేశవులు, దిలీప్, గుర్వమ్మ, నరేందర్, జానయ్య, వెంకటేష్, వెంకటయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులను నిర్మూలించండి





- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు

రాజోలి, జూలై 17(తీన్మార్ న్యూస్):

సంవత్సరం నుండి 19ఏళ్ల వయసు కలిగిన వారికందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా ఇవ్వాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు తెలిపారు. నులిపురుగులను శాశ్వతంగా లేకుండా చేయడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. రాజోలి మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ ఎన్ ఎమ్ లకు, ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులకు నులిపురుగులు నివారణ కోసం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన జాతీయ నులిపుగుల నివారణ దినం సందర్భంగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో తమ సిబ్బంది ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. 1 నుండి 19 ఏళ్ళ వయసు ఉన్న వారు రాజోలి మండలము లో మొత్తం 9440 మంది ఉన్నారని ఆయన అన్నారు. 20వ తేదీన ఆల్ బెండ మాత్రలు వేసుకొనను వారికి ఈ నెల 27వ తేదీన వేస్తారని తెలిపారు. జాతీయ నులిపురుగులు నివారణ కోసం 2 హెల్త్ సూపర్ వైజర్ లు, 2 హెల్త్ అసిస్టంట్ లు, 12మంది ఏ ఎన్ ఎమ్ లు, 33మంది ఆశా వర్కర్లు, 36మంది అంగన్ వాడి టీచర్లు , వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొంటారు అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, హెల్త్ అసిస్టంట్ రంజిత్ కుమార్, హెల్త్ సూపర్ వైజర్ హెలెన్, రామకృష్ణ, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ యుద్ధ భేరీ సభను విజయవంతం చేయాలి





- గోడపత్రికను ఆవిష్కరణ
- డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్
- యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్

సూర్యాపేట టౌన్, జూలై 17(తీన్మార్ న్యూస్):

ఆగస్టు 13న హైదరాబాద్ లో జరిగే యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జరిగే యుద్ధభేరి సదస్సును విజయవంతం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎన్ గార్డెన్ లో యాదవ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాక సమావేశంలో యుద్ధ భేరీ సన్నాహక సదస్సు కు సంబంధించిన గోడ పత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు అవుతున్నా తక్కువ శాతం ఉన్న అగ్రవర్ణాలే పరిపాలిస్తున్నాయని తొంభై శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాధికారం దక్కడం లేదని తెలిపారు. యాదవులు ఐక్యంగా ఉంటూనే తమ సమస్యల పరిష్కారం కొరకు పోరాడాలని చెప్పారు. జనాభా దామాషా ప్రకారం యాదవుల కు రాష్ట్రంలో అన్ని పార్టీలు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే స్థానాలు 22, పార్లమెంట్ స్థానాలు ఐదు, రాజ్యసభ రెండు, ఎమ్మెల్సీ స్థానాలు 7 ఇవ్వాలని మేమెంత ఉన్నామో మాకు అంత వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాదవుల సమస్యల పరిష్కారంలో సంక్షేమానికి కృషి చేయడంలో యాదవ విద్యావంతుల వేదిక కీలకపాత్ర



పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం మహిళా నాయకురాలు ఊర రామ్మూర్తి గాయత్రి, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు మాండ్ర మల్లయ్య, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బుడిగే మల్లేష్ యాదవ్, అడ్వకేట్ సుంకరబోయిన రాజు యాదవ్, ఓయి విద్యార్థి ఐకాస చైర్మన్ జటంగి సురేష్, జనసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుల్ల జనార్ధన్ యాదవ్, మర్యాద సైదులు, తోట శ్రీనివాస్ యాదవ్, ఆవుల అంజయ్య యాదవ్, ఆవిదొడ్డి శ్రీకాంత్, ముక్కాల వెంకన్న, నూకల నాగరాజు, మట్ట వాసు, శ్రీశైలం, శీలా యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ద్వారా ఉచితంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ

**నంద్యాల, జూలై 17(తీన్మార్ న్యూస్):**

విద్యా సంవత్సర ప్రారంభాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాల వితరణ చేస్తున్నట్టు నంద్యాల జిల్లా రోటరీ క్లబ్ అధ్యక్షులు కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి అన్నారు. సోమవారం నాడు నంద్యాల లోని ఎన్విఎస్ రోటరీ భవన్ లో రోటరీ క్లబ్ అధ్యక్షుడు దండే దస్తగిరి అధ్వర్యంలో ఉచితంగా ఉర్దూ పాఠశాల, గవర్నమెంట్ పాఠశాల, మరియు చిన్మయ మిషన్ స్కూల్ విద్యార్థులకు ?10 వేల విలువ గల నోట్ పుస్తకాలనురోటరీ క్లబ్ పిడిసి కందుకూరి శ్రీరామ మూర్తి దంపతుల సహకారముతో అందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు దండే దస్తగిరి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి రోటరీ క్లబ్ ఎప్పుడూ దోహదం చేస్తుందనీ విద్యార్థులు సమాజలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యా ఎంతగానో దహదపడుతుంది, వచ్చిన అవకాశాలను సద్వినయోగం చేసుకోవాలని తెలిపారు. దాత రోటరీ క్లబ్ పిడిజి శ్రీరామమూర్తి మాట్లాడుతూ నోట్ పుస్తకాల పంపిణీ విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు దోహదపడుతుంది అని, పేద విద్యార్థుల అభివృద్ధి కి తన వంతు సహకారం ఎల్లప్పుడూ వుంటుందని తెలిపారు. కార్యక్రమములో కె. రామలింగ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ విద్యార్థి దశలో కష్టపడి పనిచేయడం, పట్టుదల, నేర్చుకొని మంచి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, విశ్వనాథ్, సభ్యులు గుప్తా, సుబ్బరామయ్య, డాక్టర్ కళామురళి, నాగ రాజారావు, రాగి రమేష్ , ఎం రాజశేఖర్, సాయి సత్యనారాయణ, నెరవాటి సత్యనారాయణ, కైలాష్ నాథ్ రెడ్డి, విజయసేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, అశోక్ రెడ్డి, ఎల్ఐసి వెంకటేశ్వర్లు, మామిడి మధుసూదన్, జిఎంవి సుబ్బారెడ్డి, ఆదినారాయణ , సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తొలకరి నేపథ్యంలో వజ్రాల వేట

**కర్నూలు, జూలై 17(తీన్మార్ న్యూస్):**

తొలకరి జల్లు తో ఆ ఇంట్లో ఆనందం. పొలంలో మరో వజ్రం లభ్యం.. అక్షరాలా రూ.25 లక్షలకు విక్రయం...ఇక వారికి పండగే పండగ.. అదృష్టం అంటే అంతే నేమో మరి. వర్షాకాలంలో కర్నూలు జిల్లాలో రైతులు పొలాల్లో వజ్రాల వేట కొత్తేం కాదు. తమ అదృష్టం పండి పొలంలో వజ్రాలు దొరుకుతాయేమోనని ఆశగా వెతుకుతుంటారు. ఏదైనా రంగురాయి దొరికితే వజ్రమేమోనని పరీక్షించుకోవడానికి బంగారం షాపులకు పరుగులు తీస్తుంటారు. ఒక్క వజ్రం దొరికినా తరాల నాటి తమ దరిద్రం అంతా ఒక్కథాటితో కొట్టుకుపోతుందని వజ్రాల కోసం ఆశగా వెదుకులాట సాగిస్తారు. ఐతే తాజాగా కర్నూలు జిల్లాలో కొందరికి వజ్రాలు దొరికినట్లు సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. తుగ్గలి మండలం జొన్నగిరి పొలాల్లో ఒంగోలుకు చెందిన ఓ వ్యక్తికి ఇటీవల తేనె రంగులో ఉన్న ఓ వజ్రం లభించినట్లు సమాచారం. దాన్ని ఓ స్థానిక వ్యాపారి వద్ద అమ్మకానికి పెట్టగా ఏకంగా రూ.25 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అదేరోజు మరో ఇద్దరికి రెండు వజ్రాలు లభ్యమైనట్లు తెలుస్తోంది. మద్దికెర మండలం మదనంతపురం వాసి పొలంలో శనివారం కలుపు తీస్తుండగా వజ్రం దొరికినట్లు సమాచారం. ఈ సీజన్ ముగిసేలోపు ఇంకెంతమందిని అదృష్టం వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## ఎస్కేయూలో గవర్నర్ నజీర్

**అనంతపురం, జూలై 17(తీన్మార్ న్యూస్):**

అనంతపురం జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణదేవరాయల యూనివర్సిటీలో 21వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ యూనివర్సిటీకి చేరుకున్నారు. ముందుగా యూనివర్సిటీ ప్రాంగణంలో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అకడమిక్ బ్లాక్ ను, యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. తరువాత మెన్స్ బాలుర హాస్టల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం.గౌతమి, ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, ప్రొఫెసర్ లు, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి వైకాపా ప్రభుత్వమే

**అమరావతి, జూలై 17(తీన్మార్ న్యూస్):**

దేశ వ్యాప్తంగా అప్పుడే సార్వత్రిక ఎన్నికల సందడి నెలకొంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఘన విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ కృత నిశ్చయంతో ఉంది. బీజేపీని గద్దె దింపాలనే పట్టుదలతో విపక్షాలు కలసికట్టుగా ముందుకు సాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు, రేపు బెంగళూరులో విపక్షాల నేతలు సమావేశమవుతున్నారు. మరోవైపు రేపు ఢిల్లీలో ఎన్డీఏ కూటమి నేతలతో బీజేపీ సమావేశాన్ని నిర్వహించబోతోంది. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా హాజరుకాబోతున్నారు. ఈ నేపథ్యంలో, వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ... ఢిల్లీలో 30 పార్టీలతో ఎన్డీయే సమావేశం, బెంగళూరులో 24 పార్టీలతో విపక్ష సమావేశం జరగబోతున్నాయని చెప్పారు. కేంద్రంలో అధికారాన్ని చేపట్టాలంటే అది వైసీపీ మద్దతుతోనే సాధ్యమని చెప్పారు. ఏపీలో ప్రజల ఆశీర్వాదాలు కేవలం వైసీపీకి మాత్రమే ఉన్నాయని తెలిపారు. జాతీయ మీడియాతో పాటు, ఇప్పటి వరకు జరిగిన అన్ని సర్వేలు వైసీపీ మరోసారి ఘన విజయం సాధించబోతోందని చెప్పాయని అన్నారు.

## మద్యం దుకాణం దగ్గర ఘర్షణ

**ఖమ్మం, జూలై 17(తీన్మార్ న్యూస్):**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం లోని ఓ మద్యం దుకాణం వద్ద ఘర్షణ చోటుచేసుకుంది. మద్యం మత్తులో కొంత మంది యువకులు తమకు దొరికిన సామగ్రితో, కర్రలతో దాడులు చేసుకున్నారు. సీసాలు పగలగొట్టి మరి దాడి అక్కడున్న వారిపై కూడా దాడి చేశారు. దీంతో మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వారు కొందరు భయంతో పరుగులు తీశారు. ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ప్రధాన రహదారి మీదకు వచ్చి వాహనాలను ఆపి యువకులు ఘర్షణ పడ్డారు. పెద్దతండాకు చెందిన తేజావత్ రమేష్ తల పగిలి గాయాలయ్యాయి. ఆయన ఫిర్యాదు మేరకు గోపాలపురానికి చెందిన బాదావత్ ప్రవీణ్, దుగ్గి వేణు, వలపులేని విజయ్ కుమార్, లింగాల నవీన్ కు మార్, విజయ్ పై రఘునాథ పాలెం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా గొప్పది





- తాండూరు ఏఎంసీ చైర్మన్ విట్టల్ నాయక్
- శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో భక్తులకు అన్నదానం

**తాండూర్, జూలై 17(తీన్మార్ న్యూస్):**

అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా గొప్పదని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ అన్నారు. అమావాస్య సందర్భంగా పట్టణంలోని పాత కుంట ఆదర్శనగర్ లో వెలసిన శ్రీ కట్ట మైసమ్మ ను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు విట్టల్ నాయక్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అల్లంపల్లి ప్రకాష్ కుమ్మరి నర్సింలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి అమావాస్య సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. శ్రీ కట్ట మైసమ్మ భక్తులు కోరుకున్న కోరికలను తీర్చే మహా గొప్ప మహిమగల దేవతాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జే సుధాకర్, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, కార్యదర్శి కృష్ణ, కోశాధికారి రాములు, సలహాదారులు నల్ల పాపయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పట్నం రమేష్, రాజేష్, నర్సింలు, నాగప్ప, బెజ్జ రమేష్, అంచులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 29, 30 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

**హైదరాబాద్, జూలై 17(తీన్మార్ న్యూస్):**

ఆగస్టు 29, 30 తేదీల్లోగ్రూప్ – 2 నిర్వహించనున్నారు. అయితే పరీక్షలను కంప్యూటర్ ఆధారితంగా కాకుండా? ఓఎంఆర్ పద్ధతిలోనే 2 ఇటీజీఎ: పరీక్షల విషయంలో స్పీడ్ పెంచుతోంది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్. ఇప్పటికే గ్రూప్ – 1 ప్రిలిమ్స్, గ్రూప్ 4 వంటి పరీక్షలను పూర్తి చేయగా.... గ్రూప్ – 2 నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది. ఆగస్టు 29, 30 తేదీల్లో ఈ పరీక్షలను నిర్వహించనుంది. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో ఎగ్జామ్స్ ఉంటాయి. ఈ ఉద్యోగాల కోసం 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో పోస్టుకు 705 మంది పోటీ పడుతున్నట్లు టీఎస్పీఎస్సీ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో భారీగా సెంటర్లను ఎంపిక చేసే పనిలో ఉంది. అయితే పేపర్ లీకేజీ కారణాల రీత్యా? కంప్యూటర్ ఆధారితంగా నిర్వహిస్తారని భావించారు. కానీ ఓఎంఆర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు టీఎస్పీఎస్సీ వర్గాలు స్పష్టం చేశాయి.మరోవైపు గ్రూప్ – 2 పరీక్ష నిర్వహణ కోసం సెంటర్లుగా నిర్ణయించిన అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటన జారీ చేసింది. ఆగస్టు 29, 30 తేదీల్లో ఈ సెలవు దినాలు ఉంటాయని పేర్కొంది. గ్రూప్-2 పరీక్షలకు మొత్తం 5.5 లక్షల మంది దరఖాస్తు చేశారు. త్వరలోనే పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను విడుదల చేయనుంది టీఎస్పీఎస్సీ. వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చు.

**ఇంటర్వ్యూలు లేవు?**

ఇక గ్రూప్ 2 పరీక్షను మొత్తం 600 మార్కులకు నిర్వహించనున్నారు. ఇందులో 4 పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్లో 150 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. ప్రతి పేపర్ పరీక్ష కాల పరిమితి రెండున్నర గంటలు ఉంటుంది. పేపర్-1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్, పేపర్-2లో చరిత్ర, పాలిటీ, సొసైటీ, పేపర్-3లో ఎకానమీ, డెవలప్మెంట్, పేపర్-4లో తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటుపై ప్రశ్నలుంటాయి. గతంలో మాదిరిగా ఇంటర్వ్యూలు లేవు.

మొత్తం నాలుగు పేపర్లు ఉండగా? పేపర్? 2 లో స్వల్ప మార్పులు ఉన్నాయి. ఇక పేపర్3లో చాలా మార్పులే చేశారు. పేపర్?1, 4 లో ఎలాంటి మార్పులు లేవు. పేపర్-2లోని పార్టు-2లో గతంలో ఉన్న 'భారత రాజ్యాంగం – కొత్త సవాళ్లు'... 'భారత రాజ్యాంగం – సవరణల విధానం, సవరణ చట్టాలు'గా మారింది. 'దేశంలో న్యాయవ్యవస్థ' సబ్జెక్టులో జ్యుడీషియల్ రివ్యూ, సుప్రీంకోర్టు, హైకోర్టు అంశాలు అదనంగా వచ్చాయి. ప్రత్యేక రాజ్యాంగ నియమావళిలో మహిళలు, మైనార్టీలు, ఈడబ్ల్యూఎస్ వర్గాలు... జాతీయ కమిషన్లలో మహిళా, మైనార్టీ, మానవ హక్కులను చేర్చారు. జాతీయ సమైక్యత, సవాళ్లు, అంతర్గత భద్రత, అంతర్రాష్ట్ర సవాళ్లు సబ్జెక్టుగా వచ్చాయి. పేపర్-3లోనూ ఒక్కోపార్టులో పలు అంశాలను సిలబస్లోకి చేర్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ వెబ్ సైట్ను చూడొచ్చు.

గ్రూప్ 2లో భర్తీ చేసే ఉద్యోగాల వివరాలు:

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ 3 పోస్టులు ? 11

కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ? 59

-ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో నయిబ్ తహసిల్దార్ పోస్టులు ? 98

-రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్లో సబ్-రిజిస్ట్రార్ ఖాళీలు ? 14

రిజిస్ట్రార్ ఆఫ్ కో- ఆపరేటివ్ సొసైటీస్లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ అండర్ ది కంట్రోల్ ఆఫ్ కమిషనర్ ఫర్ కో-ఆపరేషన్ పోస్టులు - 63

కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఖాళీలు ? 09

పంచాయత్ రాజ్, రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్లో మండల పంచాయత్ ఆఫీసర్ (ఎక్స్టెన్షన్ ఆఫీసర్) పోస్టులు ? 126

ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్- 97

హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్ డిపార్ట్మెంట్లో- అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ ? 38

-జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఖాళీలు ? 165

-లెజిస్లేటివ్ సెక్రటేరియట్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ 15

-ఆర్థిక శాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ? 25

-న్యాయ శాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ? 07

-తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్

# ప్రధాన పార్టీలకు బీసీల సెగ

- ఆశావాహుల్లో పలువురు జెడ్పిటిసిలు
- బిఎస్పి నుండి దాసరి ఉష
- ఒక్కతాటిపైకి బీసీ సంఘాలు

**పెద్దపల్లి, జూలై 17(తీన్మార్ న్యూస్):**

ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు బీసీల సెగ తాకింది. పెద్దపెల్లి నియోజకవర్గంలో ఒక్కసారి బీసీ అభ్యర్థిగా బిరుదు రాజమల్లు టిడిపి హయాంలో శాసనసభ్యునిగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఇక అప్పటి నుండి ఇప్పటి వరకు బీసీలు అటు వైపు కన్నెత్తి చూడలేదు. ఆ తర్వాత ఎక్కువ మార్లు రెడ్డి వర్గం వారికే ఎమ్మెల్యే పదవులు దక్కాయి. కాంగ్రెస్ నుండి గీట్ల ముకుంద రెడ్డి కాగా, బిఆఆర్ ఎస్ నుండి దాసరి మనోహర్ రెడ్డి, ఒక్కసారి కమ్మ వర్గానికి ప్రాతినిధ్యం దక్కింది. ఇక బీసీల విషయానికి వస్తే మొదటి డబ్బులు, రెండు రాజకీయ పరిజ్ఞానం, చతురత, ఐక్యత లేదనే చెప్పాలి. దీంతో పలు దశల్లో బీసీ సంఘాలు పోరాటాలు చేస్తూనే ఉన్నా అన్ని పార్టీల నాయకులు ఒక్కతాటి మీదకు వచ్చేందుకు ఆ పార్టీలోని ప్రధాన తలలు వీరి మధ్యలో చిచ్చు పెట్టాయనే చెప్పాలి. అందులోని బీసీలనే తమ కోవర్టులుగా చేసుకొని ఏదో ఆశ చూపేవారు. కానీ ప్రస్తుతం కథ మరోలా తయారయ్యింది. ఇప్పుడు అధిష్టానం ప్రతికార్యకర్తకు, నాయకులకు సమ ప్రాధాన్యత ఇవ్వడంతో కొంతమంది పలుకుబడి గల బీసీ నాయకులు ఏకంగా అధిష్టానం పెద్దలనే కలుస్తున్నారు. మరీ ముఖ్యంగా బీసీ సంఘాలు ఏకం కావడం ఆయా పార్టీల్లోని నాయకులకు ప్రధాన బలంగా మారింది. డబ్బులు ఉన్నాయి పలుకుబడి పెరుగుతున్నది. దీంతో ఎమ్మెల్యే స్థాయిని కూడా దాటి వారి ప్రదర్శనలు ఉంటున్నాయి. వీరిని కట్టడి చేయలేము, అధిష్టానంకు ఫిర్యాదు చేద్దామంటే బీసీలు ఎక్కడ దూరమావుతారో అనే భయం. ఏదైనా నోరు జారితే కంపు చేసేందుకు సోషల్ మీడియా సిద్ధంగా ఉంది. అసెంబ్లీ ఎన్నికలు పట్టుమని ఐదు నెలలు కూడా లేవు ప్రధాన పార్టీల్లోని ఎమ్మెల్యే అభ్యర్థులకు గెలుస్తామనే సంబరం కంటే ఈ బీసీ వర్గాల పోటే ఎక్కవగా ఉన్నది. ఆదినాయకత్వం వీరికి సీటు ఇస్తుందో లేదో తెలియదు కానీ ఎవరికీ వారే ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రచారం చేసుకుంటు న్నారు. కొంతమంది బీసీ నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థలతో ఇప్పటికే ప్రజల నాలుకల్లో నానుతున్నారు. ఇక జడ్పీటీసీ నాయకులు తమ బలం పెంచు కునేందుకు నియోజకవర్గంలో ఏదో ఒక చోట ఏదైనా కార్యక్రమంలో తమ పలుకుబ డిని, సేవా దృక్పథం చూపించుకుంటున్నారు. అన్ని కలిసి వచ్చి అధిష్టానం ఆదేశిస్తే నేను ఎమ్మెల్యేగా బరిలో ఉంటానని చెప్పకనే చెప్పుకుంటున్నారు. ఓ వైపు బీసీ సంఘాలు 50 శాతం రిజర్వేషన్ కావాలంటూ పోరాటం సాగిస్తున్నారు. బీ ఎస్పీ పార్టీ నుండి బీసీ వర్గానికి చెందిన దాసరి ఉష ఎమ్మెల్యే బరిలో ప్రచారం మొదలు పెట్టింది. ఇక ప్రధాన పార్టీల్లో బీసీలైనా జడ్పీటీసీలు బొద్దుల లక్ష్మణ్, గంట రాములు ఎమ్మెల్యేగా అవకాశం వస్తే వదులుకునేందుకు సిద్ధంగా లేరు. ఇప్పటికే జూలపల్లి జడ్పీటీసీ లక్ష్మణ్ పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకత్వంలో ఉండగా, నియోజకవర్గంలో కెసిఆర్ సేవా దళం పేరుతో చేస్తున్న సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ప్రచారం బాగా పెరిగింది. ఓదెల జడ్పీటీసీ గంట రాములు ఎమ్మెల్యే బరిలో ఉన్నాని బహిరంగానే సవాల్ విసిరారు. కాంగ్రెస్ భరోసా యాత్రలో తన వర్గం వారితో బట్టీ విక్రమార్క ముందు బలం చూపించుకున్నారు. ఒకవేళ బిఆరెఎస్ పార్టీ సిట్టింగ్ లకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని పక్షంలో మిగిలిన పార్టీలు కూడా అదే బాటలో నడవక తప్పని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా ప్రధాన పార్టీలకు బీసీ సెగ తగిలిందనే చెప్పాలి.

## ఇంకా ఆచూకి తెలియని బీజేపీ నేత మిస్సింగ్ కేసు

**మేడ్చల్, జూలై 17(తీన్మార్ న్యూస్):**

గత ఐదు రోజుల క్రితం అల్వాల్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద కనిపించకుండా పోయిన ముక్కెర తిరుపతిరెడ్డి కేసు ఇంకా దర్యాప్తు దశలోనే వుంది. ఇంకా ఆచూకీ లభ్యం కాలేదని తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు సరైన విచారణ జరపడం లేదని ఆచూకీ తెలుపడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు. ఘట్కేసర్ లో ఆటో ఎక్కినట్లు సి సి కెమెరాల్లో గుర్తించి అతనితో పాటు వున్నల కృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కాని ఇప్పటి వరకు తన భర్త సమాచారం అందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని తిరుపతి రెడ్డి భార్య సుజాత అన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల పతకాల పంట

**పెద్దపల్లి, జూలై 17(తీన్మార్ న్యూస్):**

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు పతకాల పంట పండించారు. ఈ నెల 15, 16 వ తేదీల్లో హైదరాబాద్ లోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థులు అండర్-14 విభాగంలో పోటీ పడి పలు పతకాలు సాధించారు. పానుగంటి అశ్విత్ (గోల్డ్ మెడల్), కొయ్యడ గౌతమ్ (సిల్వర్ మెడల్), అమృతేశ్వర్, ఎ. నవదీప్, ఎం. మన్విత్ రెడ్డి లు కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాల్సి న అవసరం ఉన్నదని, అందుకే మా పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్న ట్లు చెప్పారు. అనంతరం పతకాలు సాధించి పాఠశాలకు వన్నె తెచ్చిన విద్యార్థులను, కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, పిఇటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9 నుంచి ఇంజనీరింగ్ రెండో దశ కౌన్సెలింగ్

- ఇంకా భర్తీ కాకుండా మిగిలిన 12,001 సీట్లు
- సివిల్, మెకానికల్ విభాగాలపై విద్యార్థులు అనాసక్తి

**హైదరాబాద్, జూలై 17(తీన్మార్ న్యూస్):**

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కోర్సుల్లో సుమారు 12 వేల సీట్లు మిగిలాయి. సివిల్, మెకానికల్ విభాగాల్లో చేరడానికి విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఎంసెట్ కౌన్సెలింగ్లో భాగంగా మొదటి దశ సీట్ల కేటాయింపు ఆదివారం చేశారు. కన్వీనర్ కోటాలో మొత్తం 82,666 ఇంజనీరింగ్ సీట్లు ఉండగా, ప్రస్తుతం ఇందులో 70,665 సీట్లను కేటాయించారు. ఇంకా 12,001 సీట్లు భర్తీ కాకుండా మిగిలాయి. మొత్తం సీట్లలో 85.48 శాతం భర్తీ అయ్యాయి. 75,708 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 70,665 మందికి సీట్లు కేటాయించారు. ప్రభుత్వ యూనివర్సిటీ కాలేజీల్లో 85.12 శాతం, ప్రైవేట్ యూనివర్సిటీల్లో 75.08 శాతం, ప్రైవేట్ కాలేజీల్లో 85.71 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. 5,576 మంది విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 22లోపు ఫీజు చెల్లించి, ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు ఇప్పటికే దోస్త్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో చేరినట్టేయితే ఆ సీటును వదులుకుంటున్నట్టు అండర్టేకింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్న ఇంజనీరింగ్ కోర్సులకే విద్యార్థులు మొగ్గు చూపారు. ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ కోర్సులనే ఎక్కువగా కోరుకున్నారు. మెకానికల్, సివిల్ వంటి కోర్సుల్లో చేరడానికి ముందుకు రావడం లేదు. అలాగే బిల్డింగ్ సర్వీసెస్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, టెక్స్టైల్ టెక్నాలజీ, మైనింగ్ ఇంజనీరింగ్, ప్లానింగ్ వంటి కోర్సుల్లో చేరడానికి విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. 28 సీట్లు ఉన్న ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ ఇంజనీరింగ్, 21 సీట్లు ఉన్న ఎలకా?ట్రనిక్స్ అండ్ టెలికమ్యూనికే షన్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు. రెండో దశ కౌన్సెలింగ్ ఆగస్టు 9 నుంచి నిర్వహించనున్నారు.

## కోత మిషన్ లో అగ్ని ప్రమాదం

**ఒంగోలు, జూలై 17(తీన్మార్ న్యూస్):**

ప్రకాశం జిల్లా రాచర్ల మండలం చెర్లోపల్లి సమీపంలోని అమరావతి జాతీయ రహదారి పక్కన కోత మిషన్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటన నిన్న జరిగింది సంఘటనలో రెండు లక్షల రూపాయలకు పైగా విలువచేసే కలప కాలిపోయింది. గుర్తుతెలియని వ్యక్తులు కలపకు నిప్పంటించడంతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు కోత మిషన్ నిర్వాహకుడు తెలిపాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే చాలా మేరకు కలప కాలిపోయింది.

## డీజీపీ అపాయిట్ మెంట్ ఇవ్వడంలేదు

**విశాఖపట్నం, జూలై 17(తీన్మార్ న్యూస్):**

తనపై అనేక జుగుప్సాకరమైన రాతలు రాయిస్తోంది సీఎం జగన్ భార్య భార తియేనని, స్వయంగా సీఎం సలహాదా రు సజ్జల రామ కృష్ణారెడ్డి కుమారుడు సజ్జలు భార్గవ రెడ్డి సోషల్ మీడియా లో ఈ రాతలు రాయిస్తున్నారని తెలు గు మహిళా అధ్యక్షురాలు వంగలపూ డి అనిత ఆరోపించారు. విశాఖ టీడీపీ కార్యాలయంలో అనిత మాట్లాడు తూ.. చదువుకున్న దళిత ఆడబిడ్డ పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని తనకు అండగా నిలిచింది చంద్రబాబు అన్నారు. విమర్శించారు కదా అని.. ఇంట్లో కూర్చునే మనిషిని కాదని, పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. మేం అడిగే ప్రశ్నలకు వైసీపీ నేతలు జవాబు చెప్పడం లేదన్న అనిత.. టీడీపీ, ఇతర పార్టీల మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం ఎప్పట్నుంచి చేస్తారో చెప్పాల ని డిమాండ్ చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 4 వేల అత్యాచారాలు జరిగాయని.. న్యాయ స్థానాలు సుమోటోగా తీసుకుని దర్యాప్తునకు ఆదేశించాల్సిందిగా అనిత కోరారు. మహిళలపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసభ్య ప్రచారాన్ని రాష్ట్ర పోలీస్ డీజీపీని కలిసి ఫిర్యాదు చేద్దామంటే అపాయిం ట్మెంట్ ఇవ్వడం లేదని అనిత తెలిపారు.

## గుంటూరు జిల్లాల్లో

### వారు ఇటూ...వీరు అటూ

గుంటూరు, జూలై 17(తీన్మార్ న్యూస్):

ఉమ్మడి గుంటూరు జిల్లా రాజకీయాలలో కీలక పరిణామాలు చోటు చేసుకోన్నున్నట్లుగా కనిపిస్తోంది. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ నుంచి ప్రముఖ నాయకులు గేటు దూకనున్నారని పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ నడుస్తుంది. ఎంపీగా ఉన్నా తనకు ప్రాధాన్యం లేదని ఒకరు భావిస్తుంటే.. జిల్లాలో కీలక నాయకుడిగా ఉన్న తన మాటకు అధిష్ఠానం కనీస విలువ ఇవ్వడం లేదని ఓ కురువృద్ధ నేత భావిస్తున్నారట!నర్సారావుపేట పార్లమెంటు నియోజకవర్గం నుంచి లావు శ్రీకృష్ణ దేవరాయలు 2019 ఎన్నికలలో విజయం సాధించారు. పార్టీ ఆరంభం నుంచి దేవరాయలు పార్టీతోనే ఉన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధిపతిగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు పరిచయం. నర్సారావుపేట ఎంపీగా ఎన్నిక అయిన తర్వాత పార్టీలో లుకలుకలుకలతో ఇబ్బందులకు గురౌతున్నారు దేవరాయలు. చిలకలూరిపేట నియోజకవర్గం నర్సారావుపేట పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రొటోకల్ మర్యాదలు కూడా దక్కటం లేదట. ఆ నియోజవర్గ ఎమ్మెల్యే విడదల రజనీకి, ఎంపీకి మధ్య గ్యాప్ అంతకతకూ పెరుగుతుంది. తన పర్మిషన్ లేకుండా తన నియోజకవర్గంలోకి ఎంపీ ఎలావస్తారని అనేక సార్లు రోడ్డెక్కిన పరిస్థితులు ఉన్నాయిలావు కృష్ణ దేవరాయలు ఊహించింది ఒకటి జరుగుతుంది మరొకటి. గత టీడీపీ ప్రభుత్వంలో నారాయణ విద్యాసంస్థల అధిపతి నారాయణకు ఇచ్చినంత ప్రాధాన్యం వైసీపీ ప్రభుత్వంలో దక్కుతుందని భావించి భంగపడ్డారు దేవరాయలు. ఎంపీ కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని భావిస్తున్నారట. మెడికల్ కాలేజ్ పర్మిషన్ కోసం కూడా ప్రయత్నించి భంగపడ్డారట. తన మాటకు పార్టీలో విలువ లేకపోవడం తీవ్రంగా బాధిస్తుందట. ఈ నేపథ్యంలో ఆయన టీడీపీలోకి వెళతారన్న వార్తలు లోకల్ గా హల్ చల్ చేస్తున్నాయి.ఇప్పటికే టీడీపీ అధిష్ఠానంతో టచ్ లో ఎంపీ ఉన్నారన్న వార్తలు ఊపందుకున్నాయి. గుంటూరు ఎంపీగా టీడీపీ నుంచి రెండోసారీ విజయం సాధించిన గల్లా జయదేవ్ సైలెంట్ అయ్యారు. పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. పార్టీకూడా జయదేవ్ స్థానంలో మరో అభ్యర్థి కోసం చూస్తుందట. గుంటూరు పార్లమెంటు అభ్యర్థి కమ్మ కులానికి చెందిన వారైతే విజయం తథ్యమని టీడీపీ భావిస్తుంది. కులం కూడా తోడవటంతో వైసీపీ నుంచి టీడీపీలోకి లావు దేవరాయలు జంప్ అవుతున్నారని, గుంటూరు ఎంపీ అభ్యర్థిగా టీడీపీ నుంచి పోటీ చేయబోతున్నరన్న టాక్ అయితే వినపడుతోందిటీడీపీ నర్సారావుపేట ఎంపీగా పోటీ చేసి లావు కృష్ణ దేవరాయలు చేతిలో రాయపాటి సాంబశివరావు ఓడిపోయారు. 2014, 2019 రెండు సార్లు నర్సారావుపేట పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేసి ?డిపోయారు రాయపాటి. కాంగ్రెస్ పార్టీ లో జిల్లాను శాసించిన వ్యక్తి రాయపాటి. ఎంతో మందికి రాజకీయ బిక్ష పెట్టిన చరిత్ర ఆయనది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. 2014లో టీడీపీలో జాయిన్ అయిన నుంచి పెద్దగా ప్రాధాన్యం లేకుండా పోయింది రెండు సార్లు పోటీ చేసి ?డిపోవడం ఒక కారణం అయితే.. వయోభరం, కొత్త తరం రాజకీయం మరో కారణం. తన బద్ధ శత్రువు కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలోకి రావడం.. జిల్లా నాయకులంతా అయనతో టచ్ లోకి వెళడంతో అసలు ప్రాధాన్యం లేకుండా పోయిందని రాయపాటి భావిస్తున్నారట.తనకు ఎంపీ సీటు, తన కుమారుడు, కోడలకి ఎంఎల్ఏ సీటు ఇవ్వాలని చంద్రబాబును కోరారు. అయితే పరిగణనలోకి కూడా తీసుకోకపోవడం అవమానంగా భావిస్తున్నారట. వైసీపీలోకి వెళ్ళేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారట. వైసీపీ అధిష్ఠానం వరకు తన విన్నపాన్ని పంపారట. మరి ఏమి జరుగుతుందో చూడాలి. ఒకే పార్లమెంటు నియోజకవర్గం ప్రత్యర్థులుగా పోటీ చేసిన అ ఇద్దరూ కుండ మార్పిడి లాగా సొంత పార్టీని వీడి ప్రత్యర్థి పార్టీలోకి చేరేందుకు ప్రయత్నించడం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రాజకీయంగా ఆదరణ కోల్పోయిన రాజకీయ భీష్ముడు రాయపాటి సాంబశివరావు వైసీపీలోకి.. యువ ఎంపీ వైసీపీ నుంచి టీడీపీ లోకి వస్తున్నారన్న వార్తలు మాత్రం ఉమ్మడి గుంటూరు జిల్లాలో సందడి చేస్తున్నాయి.

## 108 అడుగుల శ్రీరాముడి విగ్రహం

కర్నూలు, జూలై 17(తీన్మార్ న్యూస్):

కర్నూలు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయానికి నిత్యం వేల మంది భక్తులు వస్తుంటారు. ఆధ్యాత్మిక కేంద్రంగా పిలువబడే మంత్రాలయం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. ఈ క్షేత్రంలో ఎప్పటి కప్పుడు కొత్త కొత్త హంగులతో అభివృద్ధి చేస్తూ స్వామి వారికి నిత్యం విశేష పూజలు నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా స్వామి వారికీ గజవాహన, పల్లకి వంటి రకరకాల సేవలతో స్వామి వారికీ పూజలు చేస్తుంటారు. ఒకవైపు ఆధ్యాత్మిక కేంద్రంగా మరో వైపు పర్యటక కేంద్రంగా విరాజిల్లుతున్న మంత్రాలయం క్షేత్రంలో మరో విశిష్టత చేరబోతుంది. మంత్రాలయం ఆలయం సమీపంలో 10 ఎకరాల విస్తీరణంలో 108 అడుగుల శ్రీరాముడి విగ్రహం ఏర్పాటు కానుంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ విగ్రహం కోసం దాదాపుగా 250 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు.కర్నూలు జిల్లాలో వేదభూమి అయిన రాఘవేంద్ర స్వామి కొలువై ఉన్న మఠం మంత్రాలయం ఒకవైపు ఆధ్యాత్మిక కేంద్రంగా, మరో వైపు పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న మంత్రాలయం క్షేత్రంలో 108 అడుగుల ఎత్తయిన శ్రీరాముడి కాంస్య విగ్రహం ఏర్పాటు కానుంది. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి ఆధ్వర్యంలో జై శ్రీరామ ఫౌండేషన్ దీనికోసం చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు.మంత్రాలయంలో ఎమ్మిగనూరు రోడ్డు వైపున ఉన్న మఠానికి చెందిన 10 ఎకరాల్లో విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే మంత్రాలయంలో శ్రీరాముడి నమూనా విగ్రహాన్ని ప్రతిష్టించి చండీయాగం చేశారు. విగ్రహం, ఆలయ నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని ఈ నెల 18న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ వర్చువల్గా ప్రారంభించేందుకు అంగీకరించినట్లు జై శ్రీరామ్ ఫౌండేషన్ నిర్వాహకులు ఎంపీ శ్రీధర్, కె. రాములు తెలిపారు.మొత్తం రూ.250 కోట్లతో కాంస్య విగ్రహం, చుట్టూ తొమ్మిది ఆలయాలను నిర్మించనున్నట్లు చెప్పారు. కాంస్య విగ్రహాన్ని ఢిల్లీలో తయారు చేస్తున్నారని, అది పూర్తి కావడానికి మరో ఎనిమిది నెలలు సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# సినిమా స్టోరీ చెప్పిన స్వర్ణలత

విశాఖపట్నం, జూలై 17(తీన్మార్ న్యూస్):

విశాఖలో నోట్ల మార్పిడి వ్యవహారంలో ఏ4 నిందితురాలిగా ఉన్న సీఐ స్వర్ణలత ఒక్కరోజు కస్టడీ ముగిసింది. ఆమెను గురువారం ఉదయం జైలు నుంచి తీసుకొచ్చి ఎంవీపీకాలనీ పోలీసుస్టేషన్లో ప్రశ్నించారు.. అనంతరం శుక్రవారం ఉదయం ఆమెను కేజీహెచ్‌కు తరలించి, వైద్య పరీక్షలు చేసి తిరిగి జైలుకు తరలించారు. కస్టడీ విచారణలో స్వర్ణలత సంచలన విషయాలు వెలుగలోకి వచ్చాయి. మోసం చేయాలన్న కుట్రలో భాగంగానే రూ.2వేల నోట్ల మార్పిడి డ్రామా ఆడినట్లు తెలుస్తోంది. రిటైర్డ్ నేవీ ఉద్యోగులు స్వర్ణలత ముఠా ఆలోచనలు ముందే పసిగట్టినట్లు సమాచారం. రూ.12లక్షలు ఒక బ్యాగ్ లోను.. మిగిలిన డబ్బులు డిక్కీలో స్టెప్నీ టైర్ కింద ఉంచారు.స్వర్ణలత సినిమా స్టోరీలు చెప్పి విచారణ అధికారులను మభ్య పెట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున కోట్ల రూపాయలు నోట్లు మార్పిడికి సిద్ధంగా గ్యాంగ్ చెప్పారట. నేవీ ఉద్యోగులు 90 లక్షలు తెచ్చిన మాట నిజమే కానీ రూ. కోటి తాము తీసుకుని వెళ్ళలేదని చెప్పారు. రూ.2వేల నోట్ల మార్పిడి దందాను విచారణ అధికారులు ఎదుట అంగీకరించినట్లు తెలుస్తోంది. సినిమాలపై ఆసక్తి ఉండటమే కొంపముంచిందని స్వర్ణలత కన్నీళ్లు పెట్టుకున్నట్లు తెలిసింది. షూటింగ్‌లోనే ఏ-1 సూరి ద్వారా మరో పెద్ద వ్యక్తి పరిచయమైనట్లు విచారణలో ఆమె చెప్పారట.ఏ1 సూరి, కానిస్టేబుల్, హోంగార్డు ఒత్తిడితోనే నేరానికి సిద్ధపడినట్టు సీఐ స్వర్ణలత అంగీకరించారట. కేవలం తాను డబ్బుకు ఆశపడి మాత్రమే తప్పు చేసినట్లుగా చెప్పినట్లు తెలుస్తోంది. అంతేకాదు భార్య జైలులో ఉన్న సరే.. సీఐ స్వర్ణలత భర్త అమెరికా నుంచి ఇండియాకి రాలేదని చెబుతున్నారు. ఆమె భర్త అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. విశాఖలో చదువుతున్న స్వర్ణలత కుమారుడు కూడా ఇప్పటి వరకు ఆమెను చూడటానికి రాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందంటున్నారు.రూ.2వేల నోట్ల మార్పిడి పేరుతో రిటైర్ నేవి ఉద్యోగుల్ని బెదిరించి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలపై సీఐ స్వర్ణలత, మరో ముగ్గుర్ని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సంచలన విషయాలు బయటకొచ్చాయి. స్వర్ణలత ముఠా ఆలోచనలు ముందే పసిగట్టిన రిటైర్డ్ నేవీ ఉద్యోగులు.. రూ.12 లక్షలు ఒక బ్యాగ్ లోను.. మిగిలిన నగదు డిక్కీలో స్టెఫీన్ టైర్ కింద ఉంచారని తేల్చారు.. అయితే, విచారణ సమయంలో సినిమా స్టోరీలు చెప్పి అధికారులను మభ్య పెట్టే ప్రయత్నం స్వర్ణలత చేస్తున్నారట.. కానీ, డిపార్ట్‌మెంట్‌లో పని చేశారు కనుక మర్యాదగా అడుగుతున్నాం.. నిజాలు చెప్పండని సీనియర్ ఆఫీసర్ క్లాస్ తీసుకున్నాడట.అయితే, స్వర్ణలత అండ్ గ్యాంగ్ వెల్లడించిన సమాచారంతో షాక్ అయ్యారు విచారణ అధికారులు.. పెద్ద ఎత్తున నోట్లు మార్పిడికి సిద్ధంగా ఉన్నట్టు నమ్మించే ప్రయత్నం చేసిన గ్యాంగ్.. నేవీ ఉద్యోగులు 90 లక్షలు తెచ్చిన మాట నిజమే.. కానీ, కోటి రూపాయలు తాము తీసుకుని వెళ్ళలేదని వెల్లడించింది.. కాల్ డేటా ఆధారంగా నిందితులు ఇచ్చిన సమాచారం నిర్ధారించుకుంది విచారణ బృందం.. ఇక, రెండు వేల నోట్ల మార్పిడి పేరుతో దందాను విచారణ అధికారులు ఎదుట అంగీకరించింది ముఠా.. ఓ రాజకీయ నాయకుడు ప్రమేయంపై అనుమానం తలెత్తడంతో నివృత్తి చేసుకున్నారు పోలీసులు.. అయితే, సినిమాల మోజే కొంప ముంచిందని విచారణ సమయంలో కన్నీళ్లు పెట్టుకున్నారట సీఐ స్వర్ణలత.. షూటింగ్ లోనే ఏ-1 సూరి పరిచయం అయినట్టు చెప్పిన రిజర్వ్ ఇన్‌స్పెక్టర్.. ఏ1 సూరి, కానిస్టేబుల్, హోంగార్డు ఒత్తిడితోనే నేరానికి సిద్ధపడినట్టు తెలిపారట.. అంతా సూరిబాబే చేశాడు.. నా పాత్ర నామమాత్రమే అని చెప్పారట.. అసలు విషయం దాటవేస్తూ.. తన కెరీర్ పాడైపోయిందంటూ కన్నీరు పెట్టుకున్నారట స్వర్ణలత.. అయితే, సీజ్ చేసిన ఫోన్‌లోని డేటాతో తన వ్యక్తిగత జీవితం ముడిపడి ఉందని ఆమె ప్రాధేయపడ్డారట.. ఇక, డీసీపీ పర్యవేక్షణలో 24 గంటలు దర్యాప్తు కొనసాగింది.. స్వర్ణలత అభ్యర్ధనలు అధికారులు పట్టించుకోలేదు.. జాలిపడితే మా జీవితాలు కాలిపోతాయని కఠినంగా చెప్పారట ఉన్నతాధికారులు.సీఐకు సినిమాలంటే పిచ్చి.. ఈ క్రమంలోనే ఓ సినిమాలో ఆమె నటిస్తున్నట్లు వార్తలొచ్చాయి. స్వర్ణలత డ్యాన్స్ చేసిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. ఆ సినిమాలో హీరోయిన్ అంటూ వార్తలురాగా.. డైరెక్టర్ క్లారిటీ ఇచ్చారు.విశాఖ సీఐ స్వర్ణలత కేసులో 'సినిమా' ట్విస్టులుసీఐ స్వర్ణలత తమ సినిమా 'ఏపీ 31'లో హీరోయిన్ కాదని దర్శకుడు కేవీఆర్ తెలిపారు. తమ సినిమాలో సీఐ ఓ అతిథి పాత్రలో మాత్రమే ఆమె నటించారన్నారు. ఈ మూవీలో ఆమె పెట్టుబడులు పెడుతున్నారన్న ప్రచారం అవాస్తవమని.. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న స్వర్ణలత డ్యాన్స్ వీడియోలు తమ సినిమాలోవి కాదని చెప్పారు. తాము తీస్తున్న మూవీలో బిగ్‌బాస్ ఫేమ్ లహరి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు కేవీఆర్ తెలిపారు. తమ చిత్రంపై సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేయడం సరికాదన్నారు

# ఎన్డీయే సమావేశానికి టీడీపీ, బీజేపీ

విజయవాడ, జూలై 17(తీన్మార్ న్యూస్):

పద్దెనిమిదో తేదీన ఢిల్లీలో జరగనున్న నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ మీటింగ్ ఏపీ రాజకీయాల్లో కీలకం అవుతోంది. నిజానికి అది ఎన్డీఏ మిత్రపక్షాల మీటింగ్ కాదు. ఎన్డీఏ ఏర్పడి పాతికేళ్లయిన సందర్భంగా ఏర్పాటు చేసిన విందు సమావేశం. ఇందలో ఎన్డీఏలో భాగస్వామ్యగా ఉన్న వాళ్లని కాకుండా గతంలో ఎన్డీఏలో భాగంగా ఉన్న పార్టీలను కూడా ఆహ్వానిస్తున్నారు. కూటమిలో చేరే ఉద్దేశం ఉన్న పార్టీలు వస్తాయి.. లేకపోతే లేదు. ఆ ఉద్దేశంతోనే ఇప్పటికీ ఉన్న మిత్రపక్షాలకు...విడిపోయిన మిత్రపక్షాలకు కూడా సమాచారం పంపినట్లుగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఏపీ నుంచి టీడీపీ, జనసేనలకు ఆహ్వానం అందిందని అంటున్నారు. ఎన్డీఏ మిత్రపక్షాల మీటింగ్‌కు ఆహ్వానం వచ్చిందా లేదా అన్న అంశంపై తెలుగుదేసం పార్టీ కానీ.. జనసేన కానీ స్పందించలేదు. అయితే ఢిల్లీ బీజేపీ వర్గాలు మాత్రం.. సమాచారం పంపించామని.. రెండు పార్టీల నేతలూ హాజరవుతున్నారని చెబుతున్నారు. మంగళవారం ఉదయం చంద్రబాబు, పవన్ వేర్వేరుగా ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. అధికారికంగా ఖరారు కాలేదు. పవన్ కల్యాణ్ రెండో విడత వారాహి యాత్రను తుణుకులో ముగించారు. సోమవారం తిరుపతికి వెళ్తున్నారు. అక్కడ్నుంచే ఢిల్లీకి వెళ్లే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. చంద్రబాబు టూర్ షెడ్యూల్ పై స్పష్టత లేదు. ఆదివారం లేదా సోమవారం .. క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఎన్డీఏ పక్షాల మీటింగ్ కాదని బీజేపీ వర్గా లు గట్టిగా చెబుతున్నాయి. రాజకీయ అజెండా ఉన్నప్పటికీ.. ఎన్డీఏలో ఇప్పుడు భాగంగా లేకపోయినా గతంలో ఎన్డీఏలో ఉన్న పార్టీలన్నింటినీ పిలుస్తున్నారు. ఎన్డీఏ ఆవిర్భావ సమయంలో చంద్రబాబు అత్యంత కీలకంగా వ్యవహరించారు. ఎన్డీఏ కన్వీనర్ గా కూడా ఉన్నారు. తర్వాత రాజకీయ పరిణామాలతో విడిపోవడం.. మళ్లీ కలవడం జరిగాయి. ఇప్పుడు విడిపోయి..మళ్లీ బీజేపీకి దగ్గరవుతున్నారు. కానీ వైసీపీతో కూడా బీజేపీ దగ్గరగా ఉండటంతో.. బీజేపీతో కలిసేందుకు టీడీపీ వెనుకాడుతోంది. బీజేపీ అగ్రనేతలు చేసిన ఆరోపణలకు తగ్గట్లుగా జగన్ సర్కార్ పై చర్యలకు టీడీపీ డిమాండ్ చేస్తోంది. ఎన్డీఏ పూర్వ, ప్రస్తుత పక్షాల సమావేశానికి పవన్, చంద్రబాబు హాజరైనా.. పొత్తులపై స్పష్టత వచ్చే అవకాశం లేదని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికైతే బీజేపీ తెలుగురాష్ట్రాల్లో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుంది. వైసీపీతో అనుకున్నంతగా దూరం జరగలేకపోవడం ఓ కారణం అయితే.. ఏదో ఓ పార్టీని పొత్తులో కలుపుకుంటే..మరో పార్టీ దూరం అవుతుందని.. అలా కాకుండా రెండు పార్టీలతో సత్సంబంధాలు కొనసాగిస్తే.. ఎవరికి పార్లమెంట్ సీట్లు వచ్చినా తమకే మద్దతిస్తారని బీజేపీ అనుకునే అవకాశం ఉంది.

# పురాతన ఆలయాల పునరుద్ధరణకు టీటీడీ

తిరుమల, జూలై 17(తీన్మార్ న్యూస్):

తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల సహకారంతో ఆంధ్రప్రదేశ్ లోని ఆరు పురాతన ఆలయాలు పూర్తి స్థాయిలో రూపుదిద్దుకోనున్నాయి. ప్రపంచంలోనే అత్యంత ధనిక హిందూ దేవాలయాల ట్రస్ట్‌గా గుర్తింపు పొందిన టీటీడీ తన శ్రీవాణి ట్రస్టుకు వందల కోట్ల రూపాయల విరాళాలు అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆలయాల నిర్మాణాలను చేపట్టేందుకు భక్తుల నుంచి విరాళాలు సేకరించడంతోపాటు పురాతన ఆలయాలకు కూడా ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో టీటీడీ "శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణం" (శ్రీవాణి) ట్రస్టును కొన్ని సంవత్సరాల క్రితం ప్రారంభించింది. అనంతపురం జిల్లా రాయదుర్గంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.2.65 కోట్లు, వైఎస్ఆర్ జిల్లా రంగసముద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి రూ.1.5 కోట్లు, నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం రూ.1.85 కోట్లు, నంద్యాల జిల్లా సంజామల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం రూ.2.21 కోట్లు, తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం రూ.2.4 కోట్లు, శ్రీ బాల వెంకటేశ్వర స్వామి ఆలయం రూ. కాకినాడ పట్టణానికి కోటి రూపాయలను నిధులను కేటాయించింది. శ్రీవాణి ట్రస్ట్ ప్రారంభమైనప్పటి నుంచి మే నెల వరకు 861 కోట్లను భక్తులు విరాళాలుగా సమర్పించగా, 602 కోట్ల 60 లక్షలు వివిధ బ్యాంకుల్లో డిపాజిట్లు చేసినట్లు ఆలయ ఈఓ ధర్మారెడ్డి వెల్లడించారు. కరెంటు అకౌంట్‌లో 139 కోట్ల నిధులు ఉన్నాయని, 120.24 కోట్లని వివిధ కార్యక్రమాలకు ఖర్చు చేయగా, శ్రీవాణి ట్రస్టు నిధుల డిపాజిట్లు ద్వారా 36.50 కోట్ల రూపాయల వడ్డీ వచ్చిందని టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి చెప్పారు. 2019 సెప్టెంబర్ 23వ తేదీ నుంచి శ్రీవాణి ట్రస్ట్ కీ విరాళాలు సమర్పించిన భక్తులకీ వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తున్నామని, శ్రీవాణి ట్రస్టుకీ రూ 500, 300లకు భక్తులకీ రసీదు ఇవ్వడమనేది అవాస్తవమని వెల్లడించారు. అలాగే శ్రీవాణి ట్రస్టుకీ విరాళాలు ఇచ్చిన భక్తులకి రాజ్య మార్గం ద్వారా స్వామి వారి దర్శనం కల్పిస్తున్నామన్నారు.శ్రీవాణి ట్రస్టు ద్వారా విరాళాలు, నిధుల సేకరణ కార్యక్రమాలకు సంబంధించి పూర్తిగా పారదర్శకత పాటిస్తున్నట్లు చెప్పారు. శ్రీవాణి ట్రస్టు ప్రారంభించిన తర్వాత దళారీ వ్యవస్థను పూర్తిగా రూపుమాపి, మొదటి ఆరు నెలల్లోనే ప్రక్షాలన చేపట్టామన్నారు. ఇప్పటి వరకు 70 మంది దళారులను అరెస్ట్ చేసి, 214 కేసులు నమోదు చేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా టిక్కెట్లను కొనుగోలు చేసిన ప్రతి ఒక్క భక్తుడికి రసీదులు ఇస్తున్నామని, ఇప్పటి వరకు 8 లక్షల మందికీపైగా భక్తులు శ్రీవాణి ట్రస్టు ద్వారా స్వామి వారిని దర్శించుకోగా ఎవరూ ఆరోపణలు చేయలేదన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా దర్శనానికి వెళ్తే.. రసీదులు ఇవ్వలేదంటూ మాజీ మంత్రి బండారు సత్యనారాయణ టీటీడీపై ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఎప్పుడు దర్శనానికి వచ్చారో చెబితే పరిశీలించి తాము రసీదులు ఇస్తామన్నారు.

# రాజన్న చిల్లర నాణేల సమస్యకు పరిష్కారం

కరీంనగర్, జూలై 17(తీన్మార్ న్యూస్):

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శనానికి.. సుదూర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ప్రతిరోజు అర్చక స్వాములు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆ సమయంలో స్వామివారికి మొక్కులరూపంలో బంగారం, వెండి వెండితోపాటు డబ్బులను హుండీ స్వామివారికి సమర్పిస్తారు. గత కొన్ని నెలలుగా హుండీ ఆదాయం లెక్కించిన సమయంలో బ్యాంకర్లు నోట్లను తీసుకోగా చిల్లరను తీసుకోకపోవడంతో కుప్పలు, తెప్పలుగా నాణేలు పేరుకుపోయాయి. దీంతో గత కొన్ని నెలలుగా ఆలయ అధికారులు లాకర్ లో నాణేలతో కూడిన సంచులను భద్రపరిచారు.గత కొన్ని నెలలుగా చిల్లర నాణేలు ఏ బ్యాంక్ అధికారులు తీసుకోకపోవడంతో ఆలయ ఉన్నతాధికారులకు సమస్యగా మారింది. అయితే ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆలయ అధికారులు నాణేలను తీసుకోవాలని బ్యాంకు అధికారులతో మాట్లాడడంతో వారు తీసుకునేందుకు అంగీకరించారని.. ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. దీంతో రాజన్న చిల్లర నాణేలను ఆలయ ఓపెన్ స్లాబ్ లో రెండు రోజులపాటు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు, ఆలయ అధికారులు సిబ్బంది లెక్కించగా మొదటి రోజు 41లక్షల 40వేల రూపాయలు రాగా.. రెండవ రోజు 40లక్షల 12వేల 500 రూపాయలు వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ మొత్తాన్ని యూనియన్ బ్యాంక్ కు అందించడంతో చిల్లర నాణేల సమస్య తీరిపోయింది.యూనియన్ బ్యాంక్ అధికారులు 4 తూకం కేంద్రాలను ఏర్పాటు చేసి.. నాణేలను తూకం వేసి పాలిథిన్ కవర్లలో నింపుపారు. ఒక్కో సంచిలో రూ.2వేల 200 నింపి సీజ్ చేస్తున్నారు. రెండు రోజుల్లో మొత్తం 82లక్షల 12వేల 500 రూపాయలు బ్యాంక్ అధికారులకు అప్పగించారు. స్వామివారి హుండీ లెక్కింపులో పాల్గొన్న సేవాసమితి సభ్యులకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ ఉన్నతాధికారులు అందజేశారు. సీసీ కెమెరాలు పోలీస్ ప్రతిష్ట భద్రత నడుమ ఉండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు ఈవో తెలిపారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించినట్లు వెల్లడించారు.

## పల్నాడు జిల్లాల్లో వజ్రాలు

గుంటూరు, జూలై 17(తీన్మార్ న్యూస్):

పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో వజ్రాలు దొరుకుతున్నాయంటూ ప్రచారం జరుగుతోంది. దీంతో జనాలు భారీ సంఖ్యలో అక్కడికి క్యూ కట్టి.. వెతుకులాట ప్రారంభించారు. పిడుగురాళ్ల రోడ్డు శివారు ప్రాంతమైన బసవమ్మ వాగు దగ్గర రియల్ ఎస్టేట్ వెంచర్ వేశారు.. అక్కడ రోడ్ల కోసం బెల్లంకొండ నుండి తెచ్చిన ఎర్రమట్టిని పోశారు. ఈ విషయం తెలిసిన కొందరు వజ్రాలు, రంగు రాళ్లు దొరుకుతాయేమోనని వేట మొదలుపెట్టారు. వర్షం పడితే చాలు గుంపులు, గుంపులుగా వెళ్లి రోజంతా అక్కడే ఉండి రాళ్ల కోసం కోసం వెతుకుతున్నారు.ఈ విషయం తెలియడంతో సత్తెనపల్లితో పాటుగా చుట్టుపక్కల ఉన్న నరసరావుపేట, చిలకలూరిపేట, ఒంగోలు, వినుకొండ ప్రాంతాల నుంచి కూడా వాహనాలలో జనాలు అక్కడికి వచ్చి.. ఒకటి దొరికినా చాలని వజ్రాల కోసం అన్వేషిస్తున్నారు. గతంలో బెల్లంకొండ మండలం కోళ్లూరులో వజ్రాలు దొరికాయనే ప్రచారం ఉంది. అక్కడ కూలీలను పెట్టి మరీ వజ్రాల కోసం గాలించారట.. ఆ ప్రాంతం నుంచి తెచ్చిన మట్టి కావడంతోనే ఇలా గాలిస్తున్నారు. అందులో పక్కాగా వజ్రాలు, రంగు రాళ్లు ఉంటాయని నమ్ముతున్నారుఅంతేకాదు వజ్రాల టెస్టింగ్ మెషిన్‌లతో బంగారు వర్తక వ్యాపారుల దర్శనమిస్తు న్నారట.. బంగారు వ్యాపారులు టెస్టింగ్ మెషీన్‌లతో వ్యాపారం ప్రారంభించారట. టెస్టింగ్‌కు రూ.100 తీసుకుంటున్నారట. గతంలో కూడా తొలకరి జల్లులు పడగానే పల్నాడు జిల్లాలోని స్థానికులు కోళ్లూరు వెళ్లి.. అక్కడ కొండల్లోనే ఉంటూ వజ్రాలు కోసం వెతికే వారని చెబుతున్నారు. ఇప్పుడు అదే నమ్మకంతో బసవమ్మ వాగు వద్ద జరుగుతున్న వజ్రాల వేట కొనసాగుతోంది. సాధారణంగా రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు, అనంతపురం జిల్లాల్లో తొలకరి వానలు పడగానే వజ్రాల కోసం వేట ప్రారంభమవుతుంది. ఇటీవల పలువురు రైతులు, వ్యవసాయ కూలీలకు వజ్రాలు దొరికాయి.. వాటిని దక్కించుకునేందుకు వ్యాపారులు పోటీపడుతుంటారు. ఒక్క వజ్రం దొరికితే చాలు లక్షాధికారి, కోటీశ్వరులు కావొచ్చని ఆశగా వెళుతుంటారు. పల్నాడు జిల్లాలో కూడా అదే ఆశతో జనాలు వజ్రాల వేటకు వెళుతున్నారు

## సన్నీ లియోన్ రోజా మధ్య వార్

తిరుపతి, జూలై 17(తీన్మార్ న్యూస్):

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేస్తూ.. మంత్రి రోజా సన్నీలియోన్ ప్రస్తావన తీసుకు వచ్చింది. పవన్ మాటలు వింటూంటే.. సన్నీలియోన్ వేదాలు వల్లించినట్లుగా ఉందని వ్యాఖ్యానించింది. ఈ అంశం చర్చనీయాంశమయింది. స్వయంగా సినీ నటి అయిన రోజా.. మరో సినీ నటి అయిన సన్నీలియోన్ ను తప్పుగా అన్వయిస్తూ.. పవన్ కల్యాణ్ ను నిందించడం ఏమిటన్న చర్చ జరిగింది. ఈ అంశంపై సన్నిలోయిన్ కూడా స్పందించారని.. సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. సన్నిలియోన్ పేరు మీద ఓ ట్వీట్ వైరల్ అవుతోంది. కానీ ఆ ట్వీట్ ను కాస్త నిశితంగా పరిశలిస్తే.. వెరీఫైడ్ ఖాతా కాదని అర్థం చేసుకోవచ్చు. ఇటీవల డబ్బులు కట్టిన వారందరికీ వెరీఫైడ్ ఇస్తున్నారు. లేకపోతే లేదు. అయితే నిజంగానే ఆ ట్విట్టర్ ఖాతా సన్నిలియోన్ ది కాదు. ఆమె అధికారిక అకౌంట్ కి బ్లూటిక్ ఉంది. అందులో .. రోజా వ్యాఖ్యలపై ఎలాంటి రియాక్షన్ లేదు. సన్నీలియోన్ చాలా ప్రొఫెషనల్ అని.. ఇలాంటి రాజకీయ విమర్శలను ఆమె అసలు పట్టించుకోరని.. ఇలాంటివి ఆమె దృష్టికి కూడా లేదని సినీ వర్గాలు చెబుతున్నాయిజఅయితే పవన్ కల్యాణ్ ను విమర్శించినందు వల్ల జనసైనికులు పెద్ద ఎత్తున సన్నిలియోన్ పేరుతో కౌంటర్లు ఇస్తున్నారన్న ప్రచారమూ జరుగుతోంది. మరో వైపు రోజా తీరుపై జనసైనికులు పెద్ద ఎత్తున ట్వీట్లు పెడుతున్నారు. రోజా నటించిన పాత సినిమాల్లో పాటలను ప్రస్తావిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

మేడ్చల్, జూలై 17(తీన్మార్ న్యూస్):

ఒక లారీ బొలెరో కారు డి కొని ముగ్గురు మరణించిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు పై చోటుచేసుకుంది.ఓఆర్ఆర్ పెట్రోలింగ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ నుండి కీసర వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి డివైడర్ పైనుండి ఎగిరి ఎదురుగా వస్తున్న బొలెరో కారును డి కొట్టడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికకడే మృతి చందరు. బొలెరో కారులో ముగ్గురు వ్యక్తులు ఉండగా అందులో ఇద్దరు మరణించారు ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి.లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులలో ఒకరు మృతి చందగా మరోకరికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల సమాచారం మేరేకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని క్షతగాత్రులను అంబులెన్సు లో ఆసుపత్రికి తరలించారు.

# పవన్ కళ్యాణ్ అనే ఒక్క పేరు చాలు: 'బ్రో' చిత్ర కథానాయిక కేతిక శర్మ

పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ కలయికలో పి. సముద్రఖని దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'బ్రో'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకి వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మాటలమాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో సాయి ధరమ్ తేజ్ సరసన నటించిన కథానాయిక కేతిక శర్మ తాజాగా విలేకర్లతో ముచ్చటించి బ్రో సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.



**బ్రో మాతృక చూశారా? రెండింటికి వ్యత్యాసం ఏంటి?**

చూశాను. ఇందులో కమర్షియల్ ఎలిమెంట్స్ ఎక్కువ ఉంటాయి. మాతృకతో పోలిస్తే బ్రోలో కథానాయిక పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది. వినోదంతో పాటు వివిధ హంగులు జోడించి, మాతృక కంటే మరింత అందంగా మలిచారు.

బ్రో సినిమా ఒప్పుకోవడానికి ప్రధానం కారణం?

పవన్ కళ్యాణ్ గారు. ఆయన పేరు వింటే చాలు.. సినిమా ఒప్పుకోవడానికి పెద్దగా కారణాలు అక్కర్లేదు. పవన్ కళ్యాణ్ గారి కాంబినేషన్ లో నాకు సన్నివేశాలు లేవు. కానీ ఆయనతో కలిసి సినిమాలో నటించడం సంతోషంగా ఉంది. పవన్ కళ్యాణ్ గారిని అంతకముందు ఎప్పుడూ కలవలేదు. మొదటిసారి ఈ సినిమా ద్వారానే ఆయనను కలిసే అవకాశం లభించింది.

**సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఈ సినిమాలో నేను సాయి ధరమ్ తేజ్ గారు పోషిస్తున్న మార్క్ కి ప్రేయసిగా కనిపిస్తాను. ఇది సినిమాకి ముఖ్యమైన, నటనకు ఆస్కారం ఉన్న పాత్ర. సినిమాలోని ప్రతి పాత్ర కథని ముందుకు నడిపించేలా ఉంటుంది. అనవసరమైన పాత్రలు గానీ, సన్నివేశాలు గానీ లేకుండా ఆసక్తికర కథాకథనాలతో ఎక్కడా బోర్ కొట్టకుండా సినిమా సాగుతుంది. ఇదొక సందేశాత్మక చిత్రం. ఈ తరహా సినిమాలో నటించే అవకాశం రావడం నాకు ఇదే మొదటిసారి. నా గత చిత్రాలతో పోలిస్తే ఇది విభిన్న చిత్రం. నటిగా మరింత మెరుగుపడటానికి సహాయపడింది.మీ గత చిత్రం వైష్ణవ్ తేజ్ తో చేశారు. ఇప్పుడు వెంటనే ఆయన సోదరుడు సాయి ధరమ్ తేజ్ తో నటించడం ఎలా ఉంది?

ఇది యాదృచ్ఛికం జరిగింది. 'రంగ రంగ వైభవంగా' చివరి దశలో ఉన్నప్పుడు నాకు ఈ అవకాశం వచ్చింది. ఎంతో ఆసక్తికర కథ, దానికి తోడు పవన్ కళ్యాణ్ గారు, సాయి ధరమ్ తేజ్ గారి కలయికలో వస్తున్న మొదటి సినిమా. అందుకే ఈ అవకాశాన్ని అసలు వదులుకోకూడదు అనుకున్నాను.సెట్స్ లో వైష్ణవ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ ఎలా ఉంటారు ఇద్దరూ మంచి వ్యక్తులు, అందరితో సరదాగా ఉంటారు. వైష్ణవ్ కొంచెం మొహమాటస్తుడు. కానీ ఒక్కసారి పరిచయం అయ్యాక చాలా సరదాగా ఉంటారు. సాయి ధరమ్ తేజ్ అందరితో బాగా కలిసిపోతాడు.

మీ పాత్ర కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?

మాతృకతో పోలిస్తే ఇందులో నా పాత్రకు ప్రాధాన్యం ఎక్కువ. ఫన్నీ డైలాగ్స్ ఉంటాయి. స్క్రిప్ట్ చక్కగా కుదిరింది. దానికి తగ్గట్టుగా నటిగా నా ఉత్తమ ప్రదర్శనను ఇవ్వడానికి కృషి చేశాను. సముద్రఖని గారు ఫాస్ట్ డైరెక్టర్. ఆయన ఎక్కువ టేక్స్ తీసుకోరు. తక్కువ టేక్స్ లోనే మన నుంచి బెస్ట్ అవుట్ పుట్ రాబడతారు. ఆయనకు ఏం కావాలో ఆయనకు స్పష్టంగా తెలుసు. ఆయన చాలా తెలివైన దర్శకులు. త్రివిక్రమ్ గారి అద్భుతమైన రచన కూడా ఈ సినిమాకి తోడైంది. కాబట్టి నేను ప్రత్యేకంగా కసరత్తులు చేయాల్సిన అవసరం రాలేదు.

జాణవులే పాటలో మీరు చాలా స్టైల్ గా కనిపిస్తున్నారు. ఆ పాట గురించి చెప్పండి?

నీతా లుల్లా గారు కాస్ట్యూమ్ డిజైనర్ గా చేశారు. నా డ్రెస్సింగ్ స్టైల్ విషయంలో ఆమెకే క్రెడిట్ దక్కుతుంది. జాణవులే పాట ఇచ్చిన అనుభూతిని ఎప్పటికీ మరిచిపోలేను. అద్భుతమైన విదేశీ లొకేషన్లలో చిత్రీకరించారు. ఈ సాంగ్ ద్వారా మొదటిసారి నాకు డ్యాన్స్ చేసే అవకాశం వచ్చింది. ఈ చిత్రంలో సంగీతం బాగుంటుంది.

పవన్ కళ్యాణ్ గారిని మొదటిసారి సెట్స్ లో కలవడం ఎలా ఉంటుంది?

పవన్ కళ్యాణ్ గారితో నేరుగా వెళ్లి మాట్లాడాలంటే కాస్త భయమేసింది. సాయి ధరమ్ తేజ్ గారికి చెప్తే నన్ను తీసుకెళ్లి ఆయనకు పరిచయం చేశారు. కాంబినేషన్ సీన్స్ లేకపోవడం వల్ల పవన్ కళ్యాణ్ గారిని ఎక్కువ కలవలేకపోయాను. కానీ ఆరోజు ఆయనతో మాట్లాడిన ఆ ఐదు నిమిషాలు మాత్రం మంచి అనుభూతిని ఇచ్చింది.మీకు బ్రో రూపంలో మంచి అవకాశం వచ్చింది.. మీ భవిష్యత్ ప్రణాళికలు ఏంటి జయాపజయాలు మన చేతుల్లో ఉండవు. మన వరకు సినిమా కోసం ఎంత కష్ట పడగలమో అంత కష్టపడాలి. ఇలాంటి గొప్ప అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా తర్వాత మరిన్ని మంచి అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నాను.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ గురించి?


ఈ బ్యానర్ లో సినిమా చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రతి ఆర్టిస్ట్ ని ఎంతో కేరింగ్ గా చూసుకుంటారు. ఈ ప్రొడక్షన్ లో చాలా కంఫర్టబుల్ గా పనిచేయగలిగాను.

మీ తదుపరి సినిమాలు.. మెగా హీరోలతో ఇంకా సినిమాలు ఏమైనా చేస్తున్నారా?

ఆహా స్టూడియోస్ తో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఇప్పుడే ఆ ప్రాజెక్ట్ వివరాలు చెప్పలేను. ప్రస్తుతానికి అయితే మెగా హీరోలతో కొత్త సినిమాలు చెయ్యట్లేదు. అవకాశం వస్తే మాత్రం సంతోషంగా చేస్తాను.

## హార్ట్ ఆఫ్ సైంధవ్: విక్టరీ వెంకటేష్, శైలేష్ కొలను, వెంకట్ బోయనపల్లి, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'సైంధవ్' నుంచి గాయత్రిగా సారా పరిచయం

విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్‌మార్క్ చిత్రంలో 'సైంధవ్'గా తన ఫెరోషియస్ షేడ్స్ ఇప్పటివరకు చూశాము. ఇప్పుడు అతని లోతైన భావోద్వేగాన్ని పరిచయం చేశారు. బేబీ సారా హార్ట్ ఆఫ్ సైంధవ్ అని రివిల్ చేశారు మేకర్స్. పోస్టర్ లో పాప వెంకటేష్ ను కౌగిలించుకోవడం చూడవచ్చు. పోస్టర్ లో వెంకటేష్ గాయాలతో కనిపిస్తున్నారు. సినిమాలో సారా పాత్ర పేరు గాయత్రి.'ఊమి' ఫ్రాంచైజ్ తో వరుసవిజయాలు అందించిన సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సైంధవ్ హై-ఆక్టేన్ యాక్షన్ గా రూపొందుతోంది. ఈ చిత్రంలో ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. సారా పాత్ర హార్ట్ అఫ్ సైంధవ్.ఈ చిత్రంతో బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖ్ వికాస్ మాలిక్ క్యారెక్టర్ లో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞ పాత్రలో కథానాయికగా నటిస్తుండగా, డాక్టర్ రేణుగా రుహాని శర్మ, జాస్మిన్ పాత్రలో ఆండ్రియా జెర్మియా కీలక పాత్రలలో నటిస్తున్నారు.ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఎస్ మణికందన్ కెమెరామెన్ గా, గ్యారీ బిహెచ్ ఎడిటర్ గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి కిషోర్ తాళ్లూరు సహ నిర్మాత.పాన్ ఇండియా మూవీ సైంధవ్ అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది.
తారాగణం: వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెర్మియా, సారా




## వ్యూహం ఇంటెన్స్ పోస్టర్ విడుదల

కుట్రలకి, ఆలోచనలకి మధ్యలో అసమాన్యుడుగా ఎదిగిన నాయకుని కథే 'వ్యూహం'. ఆ నాయకుడే వైయస్.జగన్ ఫస్ట్ ఇంటెన్స్ పోస్టర్ ఆఫ్ 'వ్యూహం'. టెక్నికల్‌గా తమ పోస్టర్లతో కథను చెప్పి ట్రెండ్ చేయగల పోస్టర్ డిజైనర్స్ అనిల్ అండ్ భాను అనే సంగతి అందరికి తెలిసిందే అని సెన్సేషనల్ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ తన ట్వీటర్ ద్వారా తెలియచేశారు. వైయస్. జగన్ పాత్రను పోషించిన అజ్మల్ తనపై జరిగిన కుట్రలకి ఎలా స్పందిస్తున్నారో తెలిపే పోస్టర్‌ను వర్మ విడుదల చేశారు. ఎంతో వ్యూహాత్మకంగా 'వ్యూహం' సినిమాని ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కిస్తున్న దర్శకుడు ఆర్జీవి ప్రతిభను చూసి ఆశ్చర్యపోతున్నాను అన్నారు చిత్ర నిర్మాత దాసరి కిరణ్‌కుమార్. రామదూత క్రియేషన్స్ పతాకంపై నిర్మితమవుతున్న 'వ్యూహం' సినిమా చిత్రీకరణ దాదాపు 50 శాతం పూర్తయిందని నిర్మాత తెలిపారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అనేక విషయాలను వెల్లడిస్తామన్నారు. ఈ చిత్రంలో వైయస్.భారతీ పాత్రలో మానస నటిస్తున్నారు. ఈ చిత్రానికి డి.ఓ.పి ? సుజీష్ రాజేంద్రన్, ఎడిటర్? మనీష్ ఠాకూర్,పిఆర్వో? శివమల్లాల




# ఘనంగా విజయ్ ఆంటోని 'హత్య' ప్రీ రిలీజ్ వేడుక

యంగ్ హీరోలు అడివి శేష్, సందీప్ కిషన్ అతిథులుగా కోలీవుడ్ హీరో విజయ్ అంటోని నటిస్తున్న కొత్త సినిమా 'హత్య' ప్రీ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో దర్శకుడు బాలాజీ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రంలో విజయ్ ఆంటోని డిటెక్టివ్ పాత్రలో కనిపించనున్నారు. రితికా సింగ్, మీనాక్షి చౌదరిలు హీరోయిన్లుగా నటించారు. లోటస్ పిక్చర్స్, ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్స్ పై కమల్ బోరా, జి.ధనుంజయన్, ప్రదీప్ బి, పంకజ్ బోరా, విక్రమ్ కుమార్, తాన్ శ్రీ దొరైసింగం పిళ్లై, సిద్ధార్థ్ శంకర్, ఆర్‌వీఎస్ అశోక్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 21న గ్లోబల్ సినిమాస్, సురేష్ ప్రొడక్షన్ ద్వారా తెలుగులో విడుదలవుతోంది. ప్రీ రిలీజ్ కార్యక్రమంలో దర్శకుడు బాలాజీ కుమార్ మాట్లాడుతూ - మా కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన సందీప్ కిషన్, అడివి శేష్ కు థాంక్స్. విజయ్ ఆంటోనీకి తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు ఉంది. ప్రతిసారీ కొత్త కంటెంట్ తో మీ ముందుకు వస్తుంటారు. ఈ సినిమా కూడా అలాగే విభిన్నంగా ఉంటుంది. 1923లో జరిగిన ఓ ఘటన ఆధారంగా హత్య చిత్రాన్ని రూపొందించాను. మా కంటే థియేటర్ లో సినిమానే మాట్లాడితే బాగుంటుంది. ఒక మంచి థ్రిల్లర్ మూవీగా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు.

సంగీత దర్శకుడు గిరీష్ గోపాలకృష్ణన్ మాట్లాడుతూ - హత్య సినిమాకు పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. గతంలో రెండు మూడు సార్లు హైదరాబాద్ వచ్చాను. మీరు సినిమాను ఎంత లవ్ చేస్తారో తెలుసు. హత్య సినిమా కోసం డిఫరెంట్ మ్యూజిక్ ట్రై చేశాం. థ్రిల్లర్ కాబట్టి మ్యూజిక్ ప్యాట్రన్ లో వేరియేషన్ తీసుకొచ్చాం. యూరప్ లో ఫేమస్ అయిన ఓప్రా స్టైల్ లో ఓ పాట చేశాం. అలాగే మంచి లిరిక్స్ కుదిరాయి. అన్నారు. నిర్మాత జి. ధనుంజయన్ మాట్లాడుతూ - హత్య సినిమాను విడుదల చేస్తున్న గ్లోబస్ సినిమాస్, సురేష్ ప్రొడక్షన్స్ కు థాంక్స్. ఒక యూనిక్ థ్రిల్లర్ మూవీ అనుభూతిని మా సినిమా కలిగిస్తుంది. అయితే సినిమా చూసిన వారు స్పాయిలర్స్ ద్వారా కథలో విలన్ ఎవరు అనేది దయచేసి రివీల్ చేయకండి. ఆ ట్విస్ట్ ను థియేటర్ లోనే చూస్తే బాగుంటుంది. విజయ్ ఆంటోనీ గారితో పాటు మీనాక్షి చౌదరి ఈ సినిమాకు ఓ ఫిల్లర్ గా నిలబడింది. ఆమె ఈ సినిమాకు బాగా ప్రమోషన్ చేసింది. చెప్పారు.

నటుడు సిద్దార్థ్ శంకర్ మాట్లాడుతూ - ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన విజయ్ గారికి థ్యాంక్స్. దర్శకుడు బాలాజీ గారిని అన్నయ్య అని పిలుస్తుంటాను. ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. హత్య ఓ డిఫరెంట్ థ్రిల్లర్ గా ఆకట్టుకుంటుంది. అని చెప్పారు.

హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ - నేను చేసిన ఫస్ట్ ఫిల్మ్ ఇది. హత్య సినిమాలో లైలా పాత్రలో నటిస్తున్నాను. ఈ క్యారెక్టర్ లో నటిస్తున్నప్పుడు నన్ను నేను మర్చిపోయి లైలాగా మారాను. ఈ సినిమా నాకొక బ్యూటిఫుల్ ఎక్స్‌పీరియన్స్. ఈ సినిమాతో నన్ను మరింత ఎంకరేజ్ చేస్తారని కోరుకుంటున్నా. మహేశ్ బాబు గారి గుంటూరు కారం సినిమాలో ఓ కీ రోల్ చేస్తున్నాను. ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్ చేశాం. గుంటూరు కారం ఫస్ట్ డే షూట్ ఎక్స్‌పీరియన్స్ మర్చిపోలేను. అని చెప్పింది.




హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ - విజయ్ ఆంటోనీ గారు సెలెక్ట్ చేసుకునే సబ్జెక్ట్స్ చాలా బాగుంటాయి. డిఫరెంట్ స్టోరీస్ ను సాధారణ ప్రేక్షకులకు నచ్చేలా రూపొందిస్తుంటారు. ఆయన మంచి మ్యూజిక్ డైరెక్టర్ కూడా. విజయ్ గారి పాటలకు నేను అభిమానిని. దర్శకుడు బాలాజీ నాకు బాగా పరిచయం. హత్య ట్రైలర్ చూస్తుంటే సినిమాకు ఒక లాంగ్వేజ్ ఉంటుందని బాలాజీ గారు చేసి చూపించారు. నిర్మాత బి ధనుంజయ్ గారు బై లింగ్వల్ ఫిల్మ్స్ చేసి తెలుగు మాట్లాడటం నేర్చుకున్నారు. మీనాక్షి అడుగుపెట్టిన ప్రతిచోటా సక్సెస్ అందుకుంటోంది. హత్య టీమ్ కు బెస్ట్ విశెస్ చెబుతున్నా. అన్నారు.

హీరో అడివి శేష్ మాట్లాడుతూ - విజయ్ గారి బిచ్చగాడు 2 ఫంక్షన్ కు గెస్ట్ గా వచ్చాను. ఆ సినిమా సక్సెస్ అయ్యింది. ఇప్పుడు హత్య సినిమాకు అతిథిగా రమ్మన్నారు. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే తెలుగు సినిమా, తమిళ సినిమాలా లేదు ఇంటర్నేషనల్ ఫిల్మ్ లా ఉంది. దర్శకుడు బాలాజీ గారు ..మీ నెక్ట్ సినిమాలో హీరోను సెలెక్ట్ చేసుకునే ముందు నా గురించి ఆలోచించండి. ఇక్కడున్న సందీప్, మీనాక్షి, విజయ్ ఆంటోనీ, నేను మేమంతా స్వతహాగా ఎదిగిన వాళ్లం. మా రాతను మేమే రాసుకున్నాం. ప్రేక్షకులు ఈ సినిమాకు సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ - అడివి శేష్ మా సినిమాలకు లక్కీ మస్కట్ లాంటి వారు. సందీప్ మార్నింగ్ షూటింగ్ చేసి ఇక్కడికి వచ్చారు. శేష్ , సందీప్ కు థాంక్స్. బాలాజీ గారితో శేష్, సందీప్ ఇద్దరూ సినిమాలు చేయాలని కోరుకుంటున్నా. అతను మంచి టెక్నీషియన్. ఫిల్మ్ మేకింగ్ లో బాలాజీ గారికి పూర్తి అవగాహన ఉంది. హత్య సినిమా మేకింగ్ లో మా ప్రొడక్షన్ సంస్థలు ఎంతో ఇన్వాల్వ్ అయ్యాయి. ఈ సినిమా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వింటే హాలీవుడ్ డిటెక్టివ్ మూవీస్ గుర్తొస్తాయి. గిరిష్ అంత మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాను సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM